


TELANGANA KESARI TELUGU DAILY RNI No.APTEL/2009/29307


# తెలంగాణ కేసరి

తెలుగు దిన పత్రిక




మంగళవారం 07 - 01 - 2025 హైదరాబాద్ | సంపుటి: 17 సంచిక: 320 | పేజీలు : 12 | వెల : 4/-





## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

# తెలంగాణ ప్రగతిలో అత్యంత కీలకం

## త్వరలోనే భారత్‌లో బుల్లెట్



తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను సోమవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్ల వ్యయంతో 2లో

**ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉంది. రాష్ట్ర ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు అవసరమన్నారు.**

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. చర్లపల్లితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వే ప్రాజెక్ట్‌లను ప్రధాని మోదీ 2లో





## ఆరాంఘర్- జూపార్క్ ఫ్లైఓవర్ ప్రారంభం



తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లైఓవర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహె చ్ఎంసీ నిధులతో ఆరాం ఘర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లైఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని 2లో

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

వరంగల్: ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను 2లో



## హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభం..

### ఫిర్యాదులు స్వీకరిస్తున్న రంగనాథ్



తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభమైంది. హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో సోమవారం ఉదయం హైడ్రా ప్రజావాణి మొదలైంది. హైడ్రా కమిషనర్ రంగానాథ్ స్వయంగా ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై నేరుగా ప్రజల నుంచి హైడ్రా చీఫ్ 2లో

## కేటీఆర్‌కు మళ్లీ ఏసీబీ నోటీసులు



తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

ఫార్ము్మలా ఈ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. జనవరి 9వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో ఏసీబీ అధికారులు స్పష్టం 2లో

## బిధూరిని బీజేపీ సస్పెండ్ చేయాలి

తెలంగాణ కేసరి ప్రతినిధి- ఆదిలాబాద్:

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నేత రమేష్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రియాంకా గాంధీ మీద 2లో



తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
మంగళవారం 07 జనవరి 2025

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీళ్లా ప్రవర్తిస్తున్నారు: మంత్రి పొంగులేటి..

మొదటి పేజి తరువాయి

ప్రారంభించారు. మరో 25 బస్సుల‌న సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. "పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని అప్డేట్ చేస్తున్నాం. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం.రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీళ్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని" అన్నారు.

## హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభం.. ఫిర్యాదులు స్వీకరిస్తున్న రంగనాథ్

మొదటి పేజి తరువాయి

ఫిర్యాదులు తీసుకుంటున్నారు. ఈరోజు సాయంత్రం 5 గంటల వరకు ప్రజావాణి నిర్వాహణ ఉండనుంది. ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో వస్తున్న ప్రజలు.. దాన్ని హైడ్రా చీఫ్‌కు అందజేస్తున్నారు. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు అధికారులు టోకెన్స్ ఇచ్చారు. టోకెన్ ప్రకారం అధికారులు ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన అంటే పది రోజుల్లోపు పరిష్కరించేలా హైడ్రా నిర్ణయం తీసుకుంది. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించిన హైడ్రా.. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని నిర్ణయించింది.మరోవైపు ఎప్పటి నుంచో అనుకుంటున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా త్వరలో ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నారు. సంక్రాంతి పండుగకు హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రారంభంకానుంది. ఇప్పటికే హైడ్రా పీఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓకే చెప్పిన విషయం తెలిసిందే. హైడ్రా పోలీస్‌స్టేసన్‌ను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులోకి రానున్నాయి.

## బిధూరిని బీజేపీ సస్పెండ్ చేయాలి

మొదటి పేజి తరువాయి

చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఇవాళ(సోమవారం) ఆదిలాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రమేష్ బిధూరి వ్యాఖ్యలు యావత్ మహిళా లోకానికే అవమానకరంగా ఉన్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలను అన్ని పార్టీల నేతలు ఖండించాలని అన్నారు. ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిధూరిని బీజేపీ సస్పెండ్ చేయాలని కోరారు. ఇలాంటి వాళ్లకు టికెట్లు ఇస్తే మహిళలు స్వేచ్ఛగా, నిర్భయంగా తిరగగలరా? అని మంత్రి సీతక్క మహిళా వ్యతిరేకతను బీజేపీ అనువణువునా నింపుకుందని.. అందుకే రమేష్ బిధూరిని కమలం పార్టీ వెనకేసుకొస్తుందని అన్నారు. ఒక మహిళ శరీరాన్ని రోడ్లతో పోల్చి తన దుర్బుద్ధిని, పురుష దురంకారాన్ని బీజేపీ బయటపెట్టుకుందని ధ్వజమెత్తారు. తన వికృత చేష్టలతో ఆడవాళ్లను కాషాయం పార్టీ అవమాన పరుస్తోందని మండిపడ్డారు. బీజేపీకి మహిళలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. మనుధర్మ శాస్త్రాన్ని అవలంభించడమే బీజేపీ మూల సిద్ధాంతమని విమర్శించారు. మనుధర్మ శాస్త్రంలో మహిళలను గౌరవించిన చరిత్ర లేదని అన్నారు. మహిళలను గౌరవించడం బీజేపీకి అసలు తెలియదని మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేటీఆర్‌కు మళ్లీ ఏసీబీ నోటీసులు

మొదటి పేజి తరువాయి

చేశారు. గచ్చిబౌలిలోని ఓరియన్ విల్లాకు వెళ్లిన ఇద్దరు ఏసీబీ అధికారులు.. కేటీఆర్‌కు నోటీసులు అందజేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ముల ఈ కారు రేసు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా ఈఎఫ్ఓకు నిధులు బదలాయింపు.. అగ్రిమెంట్‌కు ముందే నిధులు చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరోపించింది. అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీనిపై విచారణ చేపట్టాలని ఏసీబీని ప్రభుత్వం ఆదేశించింది.ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను ఏసీబీ చేర్చింది. మరోవైపు ఏసీబీ కేసు ఆధారంగా ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. అయితే ఈ కేసులో విచారణలో భాగంగా జనవరి 6 వ తేదీ హాజరుకావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది.ఈ విచారణకు హాజరయ్యేందుకు కేటీఆర్.. తన న్యాయవాదితో కలిసి ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు. అయితే ఈ విచారణలో పాల్గొనేందుకు న్యాయవాదికి అనుమతి లేదనడంతో.. కేటీఆర్ ఏసీబీ కార్యాలయం నుంచి వెనుతిరిగారు. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణకు హాజరుకావాలంటూ సోమవారం ఏసీబీ అధికారులు కేటీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేసి వచ్చారు.ఇంతకీ ఏం జరిగిందంటే.. 2022, అక్టోబర్‌లో ఫార్ముల ఈ కారు రేసుకు సంబంధించి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈఎఫ్ఓతో ఒప్పందం చేసుకుంది. సీజ్ 9, 10,11,12 రేసులను నిర్వహించాలనేది ఈ ఒప్పందం ఉద్దేశం. అయితే 2023 ఫిబ్రవరిలో సీజన్ 9 రేసులు జరిగాయి. సీజన్ 10 కి సంబంధించి ప్రమోటర్‌గా వ్యవహరించిన సంస్థ ముందుకు రావడంతో అంతకు ముందున్న త్రైపాక్షిక ఒప్పందం కాస్తా.. ద్వైపాక్షిక ఒప్పందంగా మారింది. ఇది నిబంధనల ఉల్లంఘన చోటు చేసుకుందని ప్రభుత్వం వాదిస్తోంది.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

మొదటి పేజి తరువాయి

చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉందని, తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని, సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారని మోదీ వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా.. చర్లపల్లి లాంటి స్టేషన్లు ఎంతో అవసరమని, 2014లో కేవలం 5 నగరాల్లోనే మెట్రో ఉందని, పదేళ్లలో 21 నగరాలకు మెట్రో విస్తరించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని, కోట్లాది మందిని వందేభారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో 35 శాతం విద్యుదీకరణ పూర్తయిందని, వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు తెచ్చామని, హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందన్నారు. 180 కి.మీ. వేగంతో వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు ట్రయల్ రన్ పూర్తి అయిందన్నారు. నాలుగు విభాగాలుగా రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామని, మౌలిక వసతులు, ప్రయాణికుల సదుపాయాలు, మూరుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, ఉపాధి కల్పనే తమ లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్, ఒడిషా, తెలంగాణలో.. కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని, రైల్వే ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, పలువురు ప్రజా ప్రతి నిధులు హాజరయ్యారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది.కాగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, వి.సోమన్న, రవనీత్ సింగ్, బండి సంజయ్, గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, తదితరులు హాజరయ్యారు.

## నూతన ఇ.వి (ఎలక్ట్రికల్) బస్సులను ప్రారంభించిన మంత్రులు,ఏమ్మెల్యేలు

తెలంగాణ కేసరి ప్రతినిధి హనుమకొండ జిల్లా.





తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ (ఇ.వి )బస్సులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అటవీ,దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు,ఎంఎల్ సి బస్వరాజు సారయ్య,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ,నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు రోడ్డు రవాణా సంస్థ అధికారులు,జిల్లా కలెక్టర్ లు . పి.ప్రావీణ్య . సత్యశారద. ఎన్పీడీసీఎల్ చైర్మన్ తదితతరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వాహనాలను మంత్రులు జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 112 ఎలక్ట్రికల్ (ఇ వి)బస్సులను జిల్లాకు కేటాయించడం జరిగింది .ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48 గంటల్లోనే అమలు చేసిన మొట్టమొదటి పథం మహాలక్ష్మి పథకం.గడిచిన ఏడాది కాలంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 127 కోట్ల మహిళలు ప్రయాణాలు చేశారు.మహిళల్లో ఉచిత బస్సు పథకం ద్వారా సామాజిక అభ్యున్నతి కలిగింది.హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి 112 ఇవి బస్సులు రాష్ట్ర నలుమూలలకు నడవనున్నాయి.ఇచ్చిన మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోంది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నాం.పదేళ్లలో కనీస మౌళిక వసతులు కల్పిం చడంలో విఫలం అయిన గత పాలకులు కాంగ్రెస్ ప్రభు త్వం పై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారు. హనుమకొండలో మంత్రుల పర్యటన సందర్భంగా అక్కడక్కడ అడ్డంకులు సృష్టించాలని చూస్తున్నారు.మీకు ప్రజలే బుద్ధి చెప్పిన కూడా ఇంకా తత్వం మారకపోవడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన కాలంలో సుమారు 4500 కోట్ల పై చిలుకు ఆదాయం పొదుపు చేసుకున్న మహిళలు.సంక్రాంతి పండుగ తరువాత కొత్త రేషన్ కార్డ్ లు, పెన్షన్లు పంపిణీ,ఇందిరా రైతు భరోసా పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## ది జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.



హైదరాబాద్ – తెలంగాణ కేసరి ప్రతినిధి

బాగా పని చేసి పంచిపేరు తెచ్చుకోండి అని నూతన కమిటీ కి సూచన.

ది06-01-2025 సోమవారం–హైదరాబాద్ : జర్నలిస్టు కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నాన్ అలాటీ ప్యానెల్ కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు అభినందనలు తెలిపారు. నాన్ అలాటీస్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దనీ కోరారు, జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, కాలనీల అభివృద్ధికి, నాన్ అలాటీ సంక్షేమానికి కొత్త కమిటీ కట్టుబడి ఉండాలని పలు సూచనలు సలహాలు చేశారు. త్వరలోనే పూర్తి కార్యవర్గంతో భేటీ అవుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్యానెల్ విజయం సాధించడంతో పాటు అత్యధిక ఓట్లు సాధించిన సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు ను ఉప ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించి, అభినందించారు. సొసైటీ కార్యదర్శి మిక్కిలినేని రవీంద్రబాబు, ట్రెజరర్ భీమగాని మహేశ్వర్ గౌడ్ తో పాటు సీనియర్ జర్నలిస్ట్ హనుమంత రావు పాల్గొన్నారు.

## త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్.. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ..

మొదటి పేజి తరువాయి

సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉంది. రాష్ట్ర ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు అవసరమన్నారు. చర్లపల్లి టెర్మినల్‌తో సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందని మోదీ వివరించారు.. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని..రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతీ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని.. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మారుమూల ప్రాంతాల అభివృద్దే మా లక్ష్యమని.. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందన్నారు. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టామని.. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుందని తెలిపారు.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని విజ్ఞప్తులు చేశారు. చర్లపల్లి స్టేషన్ తెలంగాణకు ఎంతో ప్రయోజనకరమన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు కూడా త్వరలో మొదలుపెట్టాలని కోరారు. మచిలీపట్నం పోర్ట్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించడంతో పాటు తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్. అంతే కాకుండా రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా రీజనల్ రింగ్ రైలు మంజూరు చేయాలని ప్రధానిని కోరారు.ఎన్నో ప్రత్యేకతలు..

## మోదీ ముందు చిట్టా విప్పిన రేవంత్...

తెలంగాణ కేసరి ప్రతినిధి– హైదరాబాద్

చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొని ప్రసంగించారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు.ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు.

## బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను విజయవంతం చెయ్యండి.



తెలంగాణ కేసరి ప్రతినిధి హనుమకొండ జిల్లా.

హన్మకొండ అంబేద్కర్ విగ్రహం సెంటర్ నందు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా వచ్చిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరేగంటి నాగరాజు మాట్లాడుతూ.. బీసీ విద్యార్థుల సమర శంఖారావం జనవరి 8వ తేది రోజున హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేలాది మంది విద్యార్థుల సమక్షంలో బహిరంగ సభ ఉంటుంది. కాబట్టి బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న కూడా గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సుమారు 7500 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది, తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని, అదే విధంగా బీసీ విద్యార్థులకు 10,000 ర్యాంకు నిబంధనను ఎత్తివేసి ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల వలె మొత్తం ఫీజు ప్రభుత్వమే భరించాలని, ఫీజులు స్కాలర్షిప్లు మెస్ చార్జీలు నిధులు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలని, కామన్ ఫీజును పెంచాలని, ప్రైవేట్ యూనివర్సిటీలలో కూడా సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని, అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలని,బీసీ గురుకులాలకు,ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించాలని, గురుకులాల్లో మరియు సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని,రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 ఎకరాల్లో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఈ ప్రధాన డిమాండ్లతోని బీసీ విద్యార్థుల సమర శంఖారావం పూరించబడుతుంది,కాబట్టి బీసీ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తులో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుమన్ రాజ్, ఉపాధ్యక్షులు గణేష్,ప్రచార కార్యదర్శి వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు శ్రీ సాయి,సురేష్, గణేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గురు గోవింద్ సింగ్ మహారాజ్ జన్మదిన వేడుకలు....





తెలంగాణ కేసరి ప్రతినిధి హనుమకొండ జిల్లా.

గురు గోవింద్ సింగ్ జి మహారాజ్ 358 రోజు జన్మదిన వేడుకలు సందర్భంగా హనుమకొండ లో నానక్ నగర్ గురుద్వార్ సాహెబ్ కిషన్ పుర హనుమకొండ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించి ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గురుద్వారా కమిటీ అధ్యక్షుడు సర్దార్ జస్విందర్ సింగ్ హర్మిందర్ సింగ్. 9వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సర్దార్ హరి సింగ్ . ఆజాద్ సింగ్. కరణ్ సింగ్ . పూజారి సింగ్. అత్యధిక తదితరులు పాల్గొన్నారు.

## నగరవాసులకు గుడ్ న్యూస్.. రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ ప్రారంభం..

మొదటి పేజి తరువాయి

నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లైఓవర్. కాగా, ఇవాళ (సోమవారం) మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది.అలాగే ఎంజీబీఎస్ బహదూర్‌పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు ఈజీగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హాట్స్, శాస్త్రీపురం, హాసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఫ్లైఓవర్ పైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లైఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరాంఘర్–జూ పార్క్ ఫ్లైఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది.

VASAVI GROUP
You dream. We deliver.

TELANGANA KESARI TELUGU DAILY
RNI No.APTEL/2009/29307

# తెలంగాణ కేసరి

తెలుగు దిన పత్రిక

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GOLD | DIAMOND | PLATINUM | SILVER
General Bazar 9912010888 | Panjagutta 7893800555 | Kukatpally 9154900642
Dilsukhnagar 9121022262 | Chanda Nagar 8712690020 | Suchitra Circle 8712690030
www.manepally.com • online@manepally.com

మంగళవారం 07 - 01 - 2025 హైదరాబాద్ | సంపుటి: 17 సంచిక: 320 | పేజీలు : 12 | వెల : 4/-





## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

# తెలంగాణ ప్రగతిలో అత్యంత కీలకం

## త్వరలోనే భారత్‌లో బుల్లెట్



**తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్**

సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను సోమవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్ల వ్యయంతో

2లో

ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉంది. రాష్ట్ర ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు అవసరమన్నారు.

**తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. చర్లపల్లితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వే ప్రాజెక్ట్‌లను ప్రధాని మోదీ

2లో





## ఆరాంఘర్- జూపార్క్ ఫ్లైఓవర్ ప్రారంభం



**తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్**

ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లైఓవర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహె చ్ఎంసీ నిధులతో ఆరాం ఘర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లైఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని

2లో

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

**తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్**

వరంగల్: ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను

2లో



## హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభం..

### ఫిర్యాదులు స్వీకరిస్తున్న రంగనాథ్



**తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్**

హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభమైంది. హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో సోమవారం ఉదయం హైడ్రా ప్రజావాణి మొదలైంది. హైడ్రా కమిషనర్ రంగానాథ్ స్వయంగా ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై నేరుగా ప్రజల నుంచి హైడ్రా చీఫ్

2లో

## కేటీఆర్‌కు మళ్లీ ఏసీబీ నోటీసులు



**తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్**

ఫార్మ్యూలా ఈ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. జనవరి 9వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో ఏసీబీ అధికారులు స్పష్టం

2లో

## బిధూరిని బీజేపీ సస్పెండ్ చేయాలి

**తెలంగాణ కేసరి ప్రతినిధి- ఆదిలాబాద్:**

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నేత రమేష్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రియాంకా గాంధీ మీద

2లో



తెలంగాణ కేసరి తెలుగు దిన పత్రిక
మంగళవారం 07 జనవరి 2025

# తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

### తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి
### -అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య( ఎఐఎఫ్డిఎస్)
### -ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపు



**తెలంగాణ కేసరి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 06:**
బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య( ఎఐఎఫ్డిఎస్) తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల కరపత్రాలను ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,ఎంసిపిఐ (యు) జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య( ఎఐఎఫ్డిఎస్) చదువు!పోరాడు!! సాధించు!!! అనే నినాదంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మిస్తున్నదని, రాష్ట్రవ్యాప్త విద్యార్థి పోరాటాల్లో భాగంగానే అన్ని జిల్లాలలో నిర్మాణం చేసుకునే దిశగా 2025 జనవరి 22, 23 తేదీలలో కామ్రేడ్ బండారి చిరంజీవి హాల్,హంటర్ రోడ్, హనుమకొండలో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని, 1984లో ఐక్య విద్యార్థి సమైక్య పేరుతో ఆవిర్భవించిన ఈ సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మురళీధర్ రావు కమిషన్ బీసీ రిజర్వేషన్లపై మద్దతుగా పోరాడిందని,వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థులకు అనుకూలంగా ప్రభుత్వ విద్యా విధానాన్ని పరిరక్షించాలని పోరాడి విజయం సాధించిందని, నాటి యుఎస్ఎఫ్ నేడు దేశవ్యాప్తంగా వచ్చిన ప్రజాతంత్ర విద్యార్థి శక్తులను కలుపుకొని ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్(ఎఐఎఫ్డిఎస్)గా దేశవ్యాప్తంగా ఒక నికచ్చితమైన విప్లవకర విద్యార్థి సంఘంగా అవతరించిందని,విద్యార్థి ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతుందని, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన రెండవసారి ప్రభుత్వం ఏర్పడిన కాలంలోనే విద్య కాషాయీకరణ చేయడమే ముఖ్య ఎజెండాగా పనిచేస్తుందని, అందుకు తగ్గట్టుగానే విద్యావ్యవస్థలో పలు మార్పులు,చేర్పులు చేస్తూ దేశ స్వాతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఎందరో విప్లవకారుల చరిత్రలను పాఠ్య పుస్తకాల నుండి తొలగించి నెప్-2020 ద్వారా బలవంతంగా మూఢనమ్మకాలను ప్రేరేపించే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్ని, విద్య కాషాయీకరణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుందని, కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను ఎఐఎఫ్డిఎస్ దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విధానం కావాలని,ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులకు వ్యతిరేకంగా అలాగే ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేసిందని,భవిష్యత్తులో కూడా విద్యార్థి లోకానికి అండగా మరెన్నో సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని, విద్యా రంగానికి పెద్దపీట వేస్తామని చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2012-2013 సంవత్సరంలో ఉన్న విద్యాశాఖ బడ్జెట్ 15.45 శాతం బడ్జెట్ ని గడిచిన 10 ఏళ్లలో నేటి వరకు కేవలం నాలుగు శాతం మాత్రమే పెంచిందని, ప్రస్తుతం 19.56 శాతం బడ్జెట్ తో విద్యారంగం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరానికి 0.36 శాతం మాత్రమే నిధులు విడుదల చేస్తున్నారని, ఈ రకమైన బడ్జెట్ తో విద్యారంగానికి ఏ రకంగా మేలు జరుగుతుందనే విషయాన్ని పరిగణించాల్సిన అవసరం ఉందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందని, 2014 -2015 విద్యా సంవత్సరానికి 10.89 శాతం ఉన్న బడ్జెట్ సంవత్సరాలు వారిగా తగ్గుకుంటూ 2015-16 సంవత్సరానికి 9.69 శాతం, 2016-17 సంవత్సరానికి 8.23 శాతం,2017 -18 సంవత్సరానికి 8.49శాతం, 2018-19 సంవత్సరానికి 7.61శాతం,2019-20 సంవత్సరానికి 6.76శాతం, 2029-21 సంవత్సరానికి 6.69 శాతం,2021-22 సంవత్సరానికి 6.78 శాతం, 2022 23 సంవత్సరానికి 6.24 శాతం, 2023-24 సంవత్సరానికి 7.31 శాతం నిధులు కేటాయించడం జరిగిందని, విద్యాహక్కు చట్టప్రకారం కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వాలు ప్రతి ఏటా నిధులు తగ్గిస్తూ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని, బిజెపి పార్టీ 2014 ఎన్నికల వాగ్దానాల్లో విద్యార్థి లోకానికి మరియు నిరుద్యోగ యువతకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిలో ప్రధానంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా నేడు దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాల లీకేజీలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని తద్వారా గడిచిన ఏడు సంవత్సరాల లో 15 రాష్ట్రాల వారిగా 70 సార్లు పరీక్ష పత్రాలు లీకేజీ అవ్వడంతో 1.7 కోట్ల విద్యార్థి లోకం పరీక్షలు రాయలేక నష్టపోయారని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు 7800 కోట్ల రూపాయల బకాయిలు గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యల పరిష్కరణకై పెద్ద పీట వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి,నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టు పీజీ విద్యా విధానంతో పాటు,సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పిస్తూ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ , ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలన సమరశీల పోరాటాలు నిర్మించాలనే సంకల్పంతో ఈ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ను 2025 జనవరి 22 23 తేదీలలో హనుమకొండలో నిర్వహిస్తున్నామని, ఈ సమావేశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

## కొనసాగుతున్న అక్రమ భవన నిర్మాణ పనులు

### - సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణం..



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 6:**
ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో మున్సిపల్ అనుమతి లేకుండా మూడవ అంతస్తు నిర్మించిన ఇంటి యజమాని పిప్రి చిన్న గంగారాంకు మున్సిపల్ కమిషనర్ నోటీసులు జారీ చేసిన దర్జాగా పనులు కొనసాగుతున్నాయి. మామిడిపల్లిలో గల 9వ వార్డులో చిన్న గంగారాం అనే వ్యక్తి గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, రెండవ అంతస్తులను నిర్మించడానికి అనుమతి తీసుకున్నారు. మూడవ అంతస్తుకు అనుమతి తీసుకోకుండానే రెండు పోర్షన్లను నిర్మిస్తున్నారు. అనుమతి లేకుండా మూడవ అంతస్తులో స్లాబ్ వేసి నిర్మాణ పనులు చేస్తున్నందున ఈ అక్రమ భవనానికి మున్సిపల్ కమిషనర్ పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసిన ఇంటి యజమాని దర్జాగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం రెండు రోడ్లకు 7 ఫీట్ల చొప్పున సెట్ బ్యాక్ జరిగి నిర్మాణం చేయాల్సి ఉంటుంది. టి ఎస్ బిపాస్ ద్వారా అనుమతి పొందిన తర్వాత సెట్ బ్యాక్ జరిగి భవన నిర్మాణం చేయాలి. అయితే ఇంటి యజమాని చిన్న గంగారాం మున్సిపల్ అధికారులతో మిలఖాత్ అయి సెట్ బ్యాక్ లేకుండానే భవనాన్ని నిర్మించాడు. అనుమతికి విరుద్ధంగా భవనాన్ని నిర్మించినట్లు టౌన్ ప్లాన్ అధికారులు పరిశీలించి నోటీసులు జారీ చేశారు. ఈ భవనానికి రెండు రోడ్లు ఉన్నందున సెట్ బ్యాక్ జరగాలని నోటీసులో పేర్కొన్నారు. అనుమతి లేకుండా మూడవ అంతస్తును నిర్మించినందున ఇంటి యజమాని పిప్రి చిన్న గంగారాంకు నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ నోటీసులు జారీ చేసిన ఇంటి యజమాని దర్జాగా పనులు కొనసాగిస్తుండడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అనుమతికి విరుద్ధంగా భవన నిర్మాణం చేసినందున చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్ తెలంగాణకి గర్వకారణం

### -కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



**మల్కాజిగిరి, జనవరి 6, (తెలంగాణకేసరి):**
చర్లపల్లి రైల్వే స్టేషన్ నిజంగా తెలంగాణకి గర్వకారణమని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాలసునీత శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం 413 కోట్లతో ఆధునీకరిం చిన చర్లపల్లి రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రు లు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ లు కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవి,మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్,నేరేడ్మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి లు హాజరై నారు. ఈ సందర్భంగా మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... 413 కోట్ల కేంద్ర నిధులతోచర్లపల్లి రైల్వే స్టేషన్ ను అద్భుతంగా రూపుదిద్దారు. ఎయిర్పోర్టును తలపించే విధంగా ఉన్న చర్లపల్లి రైల్వే స్టేషన్ నిజంగా తెలంగాణకి గర్వకారణమని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. దుర్గంధపూరితంగా , మురికి కూపాలుగా ఉన్న రైల్వే స్టేషన్లను ఆధునిక హంగులతో విమానాశ్ర యంలా కనిపించే విధంగా తయారు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మౌలాలి డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి సెంట్రింగ్ లేబర్ సంఘం కార్యవర్గం ఏకగ్రీవం



**తెలంగాణ కేసరి మెట్ పల్లి జనవరి 06:**
మెట్పల్లి సెంట్రింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గౌరవ అధ్యక్షులు ఆకుల లింగారెడ్డి. నూతన అధ్యక్షులుపొట్ట ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులుదోనకొండ లక్ష్మణ్. కోశాధికారి సయ్యద్ అబ్బాస్, రైటర్ సోమిడి ప్రదీప్. వాలెంటర్ వేముల గోపి కార్యవర్గం గద్దల బాలరాజు,బెదగం సాయన్న,ఎర్రవెల్లి రవి ,కోళ ప్రశాంత్,పొట్ట రాజా మోహన్, ఈర సురేష్,పోట్ట రాజేందర్ ,సయ్యద్ అలీఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లీగల్ అడ్వైజర్ గా పుప్పాల లింబాద్రి జరిగింది వారిని సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు



**తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి :06**
మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల పోలేపల్లి సెజ్ లో జనవరి 6 నుండీ 9 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు జిల్లాస్థాయిలో విజేతలైన 8 ఇన్స్పైర్ ప్రాజెక్ట్స్ సంబంధించిన విద్యార్థులు మరియు రాష్ట్ర బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలైన 13 ఎగ్జిబిట్ లకు సంబంధించిన విద్యార్థులు గైడ్ ఉపాధ్యాయులు మొత్తం 37 మంది రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణం నుండి బయలుదేరారు. కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులందరూ మీ మీ ఎగ్జిబిట్ ల ను చక్కగా ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో కూడా విజేతలు కావాలని తెలియజేస్తూ జెండా ఊపి విద్యార్థుల బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లాస్థాయిలో విజేతలైన మీరందరూ కూడా రాష్ట్రస్థాయిలో కూడా మహబూబాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బి.అప్పారావు, హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరాం, ప్రధానోపాధ్యాయులు సంక బద్రి నారాయణ, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి :06**
ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమ వారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత శాఖల వారికి పంపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సోమవారం వివిధ సమస్యలపై ఈ క్రింది విధంగా కొంతమంది దరఖాస్తు చేసుకున్నారు. గూడూరు మండలం, చిన్నఎల్లపురం గ్రామంకు చెందిన కొల్లూరి, మల్లయ్య, తుమ్మల మకయ్య,లు గతంలో ప్రభుత్వం నుండి మంజూరు అయి ఇల్లు నిర్మించుకున్నాను అందుకు సంబంధించిన బిల్లు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంకు చెందిన మందుల సుగుణమ్మ, తనకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్ కలెక్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ మండలం,కంబాలపల్లి గ్రామానికి చెందిన నీలం కృష్ణవేణి, దాసరి సోమలక్ష్మి, ఎర్రమ్మ, కమటం పద్మ, తదితరులు తమకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని దరకస్తులు తీసుకోవాలని తెలిపారు. ఇలా మొత్తం (99) ధరకాస్తు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సిపివో సుబ్బారావు, డీహెచ్ఓ మరియన్న, గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డిఎఓ విజయ నిర్మల, అన్నీ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

### – తిరుమల నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




**ఉప్పల్ జనవరి 6 తెలంగాణ కేసరి**
మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ గ్రౌండ్ నందు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో కాలనీలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన ఐదుగురు విజేతలకు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాల్గొన్న అందరి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, రాంప్రదీప్, శ్రీనివాస్, చంద్రశేఖర్, కృష్ణమోహన్, శేఖర్, రంగసాయి, మురళీకృష్ణ, శ్రీనివాస్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కేసరి

మంగళవారం 7 జనవరి 2025

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం జనవరి 06**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులుటేకులపల్లి మండలం బద్రు తండా గ్రామపంచాయతీలో నివాసముంటున్న చింతా లక్ష్మీకాంత భర్త మహేష్ సర్వే నెంబర్ 941/1అ, ఖాతా నెంబర్ 5113 విస్తీర్ణం 8 గుంటలు మరియు మా తల్లి లేటు మూతి చుక్కమ్మ పేరున ఉన్న భూమి విస్తీర్ణం 8 గుంటలు ఇట్టి భూమి మొత్తం విస్తీర్ణం 16 గుంటలు. పట్టాదారు పాస్ పుస్తకం కొరకు పలుమార్లు తాసిల్దార్ కార్యాలయం కి తిరిగినప్పటికీ న్యాయం జరగలేదని తగిన న్యాయం చేయవలసిందిగా చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్స్ సూపర్డెంట్ కి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మధుర బస్తి లో నివాసం ఉంటున్న ఎం ఏ రియాజ్ తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సమస్త ఆపరేషన్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కార్యాలయం మీకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసి ఉన్నానని, దరఖాస్తు చేసి నెల రోజులు దాటిన ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు అని కావున పెట్టిన సమాచార దరఖాస్తు పూర్తి పారదర్శకంతో సమాచారం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం సి సెక్షన్ సూపర్ టెంట్ కు ఎండార్స్ చేశారు.సుజాతనగర్ మండలం లక్ష్మీపురం తండా లో నివాసం ఉంటున్న బోడ రామ అనే రైతు ఆర్ఓఎఫ్ఆర్ అటవీ హక్కుల పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్నానని, తనకి ఉన్న ఎకరం 30 గుంటల వ్యవసాయ భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా 20 సంవత్సరాల క్రితం టేకు చెట్లను వేయడం జరిగిందని, టేకు చెట్లు పెద్దగా పెరగడం వల్ల పంటలు దిగుబడి రావటం



లేదని, కావున ఉన్న 30 టేకు చెట్లను నరికి అమ్ముకొనుటకు అనుమతి ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ సెక్షన్ సూపర్డెంట్ ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామం లో నివాసం ఉంటున్న రామ్మోహన్రావు మామిడి గుండాల గ్రామంలో సర్వే నంబర్లు130/2%ఈ/5/1, 105/3,80,81, 130/2ఈ%/5/3 లో గల మా వారసత్వ భూమిలో కొంతమంది అక్రమంగా బోర్లు వేయుచున్నారని, కావున బోర్లు వేయకుండా నిలుపుదల చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ గుడి వెనుక వీధిలో గత ఎనిమిది నెలల నుండి త్రాగునీరు రావడం లేదని మరియు మా బోరులలో నుండి మురికి నీరు వస్తుందని కావున మా సమస్యను పరిష్కరించి, త్రాగునీరు ఇప్పించగలరని గ్రామస్తులు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం బూర్గంపాడు ఎంపీడీవో కు ఎండార్స్ చేశారు

ఈ ప్రజావాణి కార్యక్రమంలో పరిపాలన అధికారి రమాదేవి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేత్ర శస్త్ర చికిత్స శిబిరం స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం





## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 06

790 కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛంద సంస్థల సేవలను సేవలను కొనియాడారు. అంధత్వ నివారణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ కార్యక్రమానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గిరిజన ప్రాంతంలో సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా ఎక్కువగా ఉందని వాటి నివారణ కొరకు, చికిత్స కొరకు, సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వార్డును అభివృద్ధి పరుస్తామని, పుట్టుకతో రక్త హీనత కలిగిన పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం కింద చేపడతామని, రక్తదాన శిబిరాల నిర్వహణకు ప్రణాళిక చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్. వెంకటపుల్లయ్య, మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ భద్రాచలం, యం.రామకృష్ణ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, డా. సంతోష్, ఆర్.ఎం., వారు మాట్లాడుతూ అంధత్వ నిర్వణకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా.ఎస్.ఎల్.కాంతారావు ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా కలెక్టర్ వారి అనుమతి ద్వారానే పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమమును నిర్వహించారని, వారి పూర్తి సహకారం, సూచికల ద్వారా ఈ శిబిరం విజయవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపినారు. అలాగే డా. రవిబాబు డిసిహెచ్ఎస్, డా. భాస్కర్ నాయక్, డిఎం అండ్ హెచ్ ఓల సహకారంతో శిబిరం నిర్వహించినట్లు, ఈ శిబిరంలో ఇప్పటి వరకు 790 మందికి కంటి 19 బృందాలుగా ఆపరేషన్లు నిర్వహించామని, 1100 మందికి 5 దశల వారీగా కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు డా.ఎస్.ఎల్.కాంతారావు ప్రోగ్రాం చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, ఎస్ఎన్వి రామారావు, డా. సంతోష్ లయన్ రామలింగేశ్వరరావు, డా. స్వామి, లయన్. ఎ. జగదీష్, లయన్. శివ శంకర్ నాయుడు, లయన్ బి. రామకృష్ణ, లయన్ ఉమా మహేశ్వరరావు, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కొరకు కృషి చేయాలి

## భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్ స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య



**తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 06**

భద్రాచలం రవాణా శాఖ, యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు యూనిట్ కార్యాలయం, భద్రాచలంలో మోటార్ వెహికల్ ఇన్స్ స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య సోమవారం కార్యాలయంనకు వచ్చిన లెర్నర్స్ లైసెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్,వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తు దారులకు , ట్రాన్స్పోర్ట్ వాహనాలు ఫిట్నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్ కు, రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు, క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట, హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున "నన్ను ధరించు – నిన్ను రక్షిస్తా" అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు..కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు. అదేవిధంగా18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లకు) వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షార్హులు కావున మైనర్లకు వాహనాలు నడపనివ్వద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పైన అవగాహన పెంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకొంటూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణ కొరకు కృషి చేయాలని కోరారు.

# కనీస వేతనాల సలహా మండలి సభ్యులకు సన్మానం

**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం జనవరి 06**

హైదరాబాద్ అంజయ్య భవన్ లో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ ఐఎన్ టియుసి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద సమక్షంలో కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సంకేపల్లి నరసింహారెడ్డి, జనక్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన నాటినుండి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కనీస వేతనాలు సలహా మండలి చైర్మన్ కార్మిక కర్షకులపై ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లు అందరి సహాయ సహకారాలతో రాబోవు తక్కువ కాలంలో మినిమం వేజ్ చేసే విధంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, అన్ని ఏరియాలలో ఐఎన్ టియుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 06**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పరుచుకొని జరుగుతున్న ఏర్పాట్లు ఏడో తేదీ నాటికి పూర్తి కావాలని భక్తులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్ లో ముక్కోటి ఏర్పాట్లపై జరుగుతున్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిఐపి లకు, వీఐపీలకు వేరువేరుగా భారీ కేడ్లతోపాటు పాటు వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, భక్తులు ఇబ్బందులు పడకుండా శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులు పడవేసే వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడే పడి వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణం మొత్తం శుభ్రంగా ఉండేలా చూడాలని, ఘాటులో మరియు సారపాక నుండి భద్రాచలం పార్కింగ్ ప్రదేశాల వరకు విద్యుత్ కాంతులతో వెదజల్లాలని, దేవస్థానములో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు తొక్కిసలాట జరగకుండా పోలీసు దేవస్థానం సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చూడాలని, మంచినీటి సౌకర్యం కొరకు 20 ప్రదేశాలలో ఏర్పాటులు చేయాలని, నాలుగు వాటర్ ట్యాంకర్లు ఎప్పటికప్పుడు గస్తీ తిరుగుతూ ఉండాలని, అధికారులు, పోలీస్ సిబ్బంది వారి బంధువులకు ఫ్యామిలీలకు స్వామివారి దర్శనానికి ప్రాముఖ్యత ఇవ్వకుండా భక్తులకు మాత్రమే దర్శనం చేసుకునేలా చూడాలని, ప్రస్తుతం నిర్మిస్తున్న 138 టాయిలెట్లతోపాటు మొబైల్ టాయిలెట్లు ఎక్స్ ట్రా తెప్పించాలని, 8, 9,10, తేదీలలో మెయిన్ ఫెస్టివల్ గా పరిగణిస్తున్నందున ఏడో తేదీ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందేలా ప్రత్యేక వైద్య కేంద్రాలతో పాటు అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. 9, 10 తేదీలలో మద్యం మాంసం దుకాణాలు పూర్తిగా బంద్ చేయించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రోడ్లకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున దానిలో భాగంగా ఐటీడీఏ ద్వారా ఏర్పాట్లు చేసే కల్చరల్ ప్రోగ్రామ్స్ తెప్పోత్సవానికి ముందు ఆ తర్వాత నిర్వహించేలా చూడాలని, దాంతోపాటు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన కళాఖండాలు, గిరిజన వంటకాలు, కరక్కాయ పొడి తో టీ తయారు చేయడం, ఔషధ గుణాలకు సంబంధించిన ఆహార పదార్థాల అమ్మకాల కొరకు ఏర్పాటుచేసిన స్టాల్స్ పర్యాటకులు సందర్శించి కొనుగోలు చేసేలా చూడాలని, దీని ద్వారా గిరిజనులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని అన్నారు. భక్తుల కొరకు ఏర్పాట్లు చేస్తున్న తాత్కాలిక విడిది వీడిది గృహాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే భక్తులు ఈ గృహాలలో బస చేసి కిన్నెరసాని, బొజ్జిగుప్ప, బెండలపాడు, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం జరుగు ప్రదేశాలు, మిథిలా స్టేడియంలోని స్వామివారి పూజా కార్యక్రమాలు, తెప్పోత్సవం జరుగు ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక విడిది గృహాలు, సెల్ఫీ పాయింట్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, డిఆర్ డిఓ విద్యాచందన, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వర్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

## గిరిజనులకు సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలి

## ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



**తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 06**

సుదూర మారుమూల గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో తమ సమస్యల గురించి విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్ లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లినందున వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఎస్ డిసి రవీంద్రనాథ్, ఎస్ఓ భాస్కరన్, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ర్ లక్ష్మీనారాయణ, ఎఫ్ డిసి ఉదయ్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన నవ్య, సౌమ్య, విజయకుమార్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06**

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్సా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ సిబ్బంది సేవలు మరువ లేనివి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం జనవరి 06**

నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నర్సింగ్ సిబ్బంది సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జతేష్ పాటిల్ అన్నారు. ఐఎంఎ హాల్ లో ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ –1, గ్రేడ్–2 మరియు హెడ్ నర్సుల అభినందన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఎంతో ఒత్తిడితో రోగులకు అందుబాటులో ఉంటూ రోగులకు సేవ చేస్తూ, రోగికి వైద్యునికి మధ్య అనుసంధానంగా వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సింగ్ సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఎన్ని వత్తిళ్లు ఉన్నా కూడా రోగికి వైద్యం అందించడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న నర్సులను ఆయన ప్రశంసించారు. వృత్తిలో భాగంగా ఎటువంటి సమస్యలు ఉన్న తానున్నానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లాలోని టివివిపి ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ సునీల్ మజ్నేకర్, డాక్టర్ హర్షవర్ధన్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించాలి**
**కొణిజర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం, సిగ్గు పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఎం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అల్తాఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్ ఆస్ర , పవిత్ర దీక్షిత్ , ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జె. జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ సమస్యలపై హమాలీల డిమాండ్లు, ఏఐటీయూసీ ఉద్యమం





**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 6**
రంగారెడ్డి జిల్లా గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ సమస్యలపై హమాలీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి తమ డిమాండ్లు వినిపించారు. కనీస సౌకర్యాలు లేని పరిస్థితి, హమాలీల హక్కులపై తీవ్ర నిర్లక్ష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్ గారి అధ్యక్షతన నిర్వహించారు.

మార్కెట్ తరలింపు సమస్యలు మరింత తీవ్రం
గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌ను నాలుగు సంవత్సరాల క్రితం బాటసింగారానికి మార్చారు. కానీ అక్కడ ఇప్పటికీ కనీస సౌకర్యాలు అందుబాటులో లేవు. రోజూ వేల మందికి పైగా కమిషన్ దారులు, హమాలీలు, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు పనిచేస్తుంటారు. అయితే వారి కోసం టాయిలెట్లు, మంచినీరు, విశ్రాంతి షెడ్స్ వంటి వసతులు ఏర్పాటు చేయలేదు. హమాలీలకు గుర్తింపు కార్డులు, యూనిఫార్మ్ డిమాండ్ హమాలీలకు గుర్తింపు కార్డులు, యూనిఫార్మ్ లు అందించాలన్న డిమాండ్ ప్రాధాన్యత సంతరించుకుంది. రోజూ కోట్లాది రూపాయల వ్యాపారం జరిగే మార్కెట్ యార్డులో హమాలీలు తగిన గుర్తింపుతో, గౌరవంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీలో చేరిక ఈ సమావేశంలో 150 మంది హమాలీ కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి సమక్షంలో ఈ చేరిక జరిగింది. నూతన కమిటీ ఏర్పాటు మార్కెట్ కమిటీ కొత్త నాయకత్వాన్ని ఎన్నుకుంది. మక్బుల్ బాయి అధ్యక్షులుగా, చిన్న గౌడ్ ప్రధాన కార్యదర్శిగా, మేతరి పోశయ్య కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. డిమాండ్ల అమలుకు చర్యలు తప్పనిసరి మార్కెట్ హమాలీలు, ట్రేడర్స్, మేస్త్రీల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా ఉద్యమం చేపట్టాలని ఏఐటీయూసీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ, ఏఐటీయూసీ నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు. హమాలీల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఏఐటీయూసీ మద్దతు ఇస్తుందని ప్రకటించారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా

**ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి**
**జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి**
**బీసి గురుకులాలలో కామన్ డైట్ అమలు పక్కాగా పర్యవేక్షించాలి**
**3 జిల్లాల ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్**



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పారదర్శకంగా ఓటరు జాబితా ఉండాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి అన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా అధికారులతో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొని ఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఓటర్ల తుది జాబితా వివరాలు, జనాభా ఓటర్ల నిష్పత్తి, మహిళలు, పురుషుల ఓటర్ల నిష్పత్తి, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురణ తర్వాత వచ్చిన దరఖాస్తులు, వాటి స్థితిగతులు, ఓటర్ కార్డుల డెలివరీ వంటి పలు అంశాలను అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ, ఓటర్ల తుది జాబితాను విజయవంతంగా ప్రచురించినందుకు అధికారులను అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ సమయంలో మాత్రమే కాకుండా ఇతర సమయాల్లో కూడా స్పెషల్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించాలని అన్నారు. గతంలో చనిపోయిన పేర్లు తొలగించకుండా ఉన్నాయని, వాటిని ఈ ఓటర్ జాబితా సవరణ ద్వారా తొలగించారా లేదా వివరాలు ఆరా తీశారు. ఓటర్ తుది జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ హార్డ్ కాపీ అందజేయాలని అధికారులకు సూచించారు. బీసి సంక్షేమ శాఖ పరిధిలో నడిచే గురుకులాలలో పిల్లలకు అందిస్తున్న కామన్ డైట్ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం పిల్లలకు కూరగాయలు, నాన్ వెజ్ భోజనం అందేలా చూడాలని, బీసీ సంక్షేమ హాస్టల్స్ ను ర్యాండంగా చెక్ చేయాలని అన్నారు. రోజు వారి కూరగాయలు రిపీట్ కాకుండా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ భోజన నాణ్యతను పరిశీలించాలని బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ కూడా అయిన బాల మాయాదేవి తెలిపారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 695 ఉందని అన్నారు. నూతన ఓటర్ లకు ఓటరు కార్డులు ముద్రణకు పంపామని, జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి చేశామని అన్నారు. ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో పారదర్శకంగా నిర్వహించామని, ప్రతి దశలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేశామని అన్నారు. ఖమ్మం జిల్లాలో చనిపోయిన ఓటర్ల తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ ద్వారా డెత్ సర్టిఫికెట్ సమాచారం తీసుకుని సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నిబంధనలను పాటిస్తూ చనిపోయిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 30 వేల 572 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని, మహిళలు పురుషుల నిష్పత్తి 1076 గా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత ఖమ్మం జిల్లాలో మొత్తం 8582 నూతన ఓటర్లను జాబితాలో నమోదు చేశామని, అదే సమయంలో చనిపోయిన 1641, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన 3472, రిపీటెడ్ వచ్చిన 127 పేర్లను తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 225 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై వచ్చిన 21 వేల 549 దరఖాస్తుల్లో ఇప్పటివరకు 18 వేల 411 దరఖాస్తులను ఆమోదించామని, 3112 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో తుది ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ అందించామని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పి.ఓ. ఐ.టి.డి.ఏ. భద్రాచలం బి. రాహుల్, మూడు జిల్లాల ఈ.ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమృత హాస్పిటల్ పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం జనవరి 06**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో నిర్వహిస్తున్న అమృత హాస్పిటల్ పై గోండ్ వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందనకు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులకు లేఖను విడుదల చేస్తూ లేఖలో కొత్తగూడెం పట్టణం లో గణేష్ టెంపుల్ ఏరియాలో నిర్వహిస్తున్న అమృత అనే ప్రైవేట్ హాస్పిటల్ లో చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రోగులను వైద్యం పేరుతో పిలిపించుకొని గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మహిళలను కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. గతంలో ఒక బాలుడి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి బాలుడు మృతికి కారణమయ్యారని పత్రికల్లో కథనాలు సైతం వెలువడ్డాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ ఆర్ఎంపీ డాక్టర్లు తో మాఫియాని ఏర్పాటు చేసుకొని వైద్యం నిర్వహిస్తూ దండా కొనసాగిస్తున్నారని లేఖలో ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో రోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఏజెన్సీలో మాత్రం క్లినిక్‌లకు ఇలాంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారని ఆరోపించారు. వైద్య ఆరోగ్యశాఖ జిల్లాలో ఆర్ఎంపీల వైద్యంపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించడం లేదని ఆరోపించారు చర్ల అంబేద్కర్ సెంటర్లో సాయి క్లినిక్ కు ఎటువంటి అనుమతులు లేకుండా మందులు సరఫరా చేస్తున్నారని లేఖలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుపా ప్రకాష్, మాజీ సర్పంచ్ పడగ ప్రశాంత్, సోడెబాల తదితరులు పాల్గొన్నారు.

# ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్ ప్రారంభం

## అభివృద్ధి పథంలో హైదరాబాద్



**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 6**
హైదరాబాద్ నగర అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను గ్రాండ్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మలిరెడ్డి రాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ హయాంలో నిర్మించిన పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత, ఇప్పుడు మరో విప్లవాత్మకమైన ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయింది. ఇది మన సామర్థ్యాన్ని నిరూపించే ప్రగతి సూచిక, అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిబద్ధతతో ఉన్నదని పేర్కొన్న ముఖ్యమంత్రి, భవిష్యత్తులో తీసుకువచ్చే ప్రాజెక్టులపై దృష్టి సారించారు. మెట్రో రైలు విస్తరణమూసీ నది పునరుజ్జీవనంరీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంమెగా ప్రాజెక్టులు భవిష్యత్ ప్రణాళికలో ఉన్నాయి. ఓల్డ్ సిటీ కాదు, ఒరిజినల్ సిటీఓల్డ్ సిటీని ఒరిజినల్ సిటీగా మార్చే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం హామీ ఇచ్చారు. అభివృద్ధి మార్గంలో ప్రతి ఒక్కరితో కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని సీఎం సూచించారు. ఇది ఆర్థిక పరివర్తనకు ఆయన చేసిన కృషికి గౌరవ సూచకంగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, నాయకులు ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ప్రభుత్వం చూపిన పట్టుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది నగర రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనాలు చేకూర్చే ప్రాజెక్టుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి పునాది పడిన ఈ ఘట్టం నగర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని నమ్మారు

# దేశ భద్రతకు యువత ముందుకు రావాలి

## ఎల్బీ నగర్ డీసీపీ చీహెచ్ ప్రవీణ్ కుమార్



**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 6**
సురక్ష సేవా సంఘం ద్వారా శిక్షణ పొంది %జాబ్‌% విజయాలు సాధించిన అభ్యర్థులను డీసీపీ సన్మానించారు దేశ భద్రత కోసం యువత సైనిక రంగంలో ముందుకు రావాలన్న ఆవసరాన్ని గుర్తుచేసేలా సురక్ష సేవా సంఘం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎల్బీ నగర్ డీసీపీ చీహెచ్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన %జాబ్ +ఉ% కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో సురక్ష సేవా సంఘం శిక్షణ పొందిన 10 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన అభ్యర్థుల్లో 8 మంది %ఇత్రాళీ, డీఎఫ్, జకాళీ% విభాగాల్లో ఉద్యోగాలు సాధించారు. ఈ విజయాలను పురస్కరించుకుని, డీసీపీ చీహెచ్ ప్రవీణ్ కుమార్ విజేతలను తన కార్యాలయంలో ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ భద్రత కోసం యువత సైనిక రంగంలో ముందుండాలి. ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. సురక్ష సేవా సంఘం చేసిన కృషి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది" అని కొనియాడారు. సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్ మాట్లాడుతూ, "నిరుపేద కుటుంబాలకు చెందిన యువతకు ఉచిత శిక్షణ అందించి, వారికి ఉద్యోగావకాశాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం. యువత దేశ రక్షణకు అంకితభావంతో ముందుకు రావడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలు తమ అనుభవాలను పంచుకుంటూ, సురక్ష సేవా సంఘం అందించిన శిక్షణ తమ విజయానికి కీలకమని అన్నారు. ఈ సందర్భంగా డీసీపీ ప్రవీణ్ కుమార్, ప్రతి యువకుడు దేశ రక్షణలో తన పాత్రను గుర్తించాలి. ఇలాంటి సంస్థల యువతకు మంచి భవిష్యత్తు దిశగా నడిపిస్తాయి అని అభిప్రాయపడ్డారు. సురక్ష సేవా సంఘం చేసిన కృషి నిరుపేద కుటుంబాలకు మాత్రమే కాక, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఈ కార్యక్రమం నిరూపించింది.

# కోట గుళ్ళు గణప సముద్రం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలి!

## రాష్ట్ర పర్యాటక యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి డైరెక్టర్ స్మితా సబర్వాల్

**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 6.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల కేంద్రంలో గల కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి డైరెక్టర్ స్మితా సబర్వాల్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులతో కలిసి గణపురం మండలంలోని కోట గుళ్లు, గణపురం రిజర్వాయర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాంతాలని తీర్చిదిద్దాలని సూచించారు. పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. సాస్కి పథకంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రణాళికల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె జిల్లాలో ముఖ్య పర్యాటక ప్రాంతాలైన కోటగుళ్ళు, గణప సముద్రం సరస్సు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కోటగుళ్ళకు విచ్చేసిన స్మితా సబర్వాల్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికి మొక్కను అందజేశారు. పురావస్తు శాఖ అధికారులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ విశిష్టత ఆలయానికి సంబంధించిన భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాస్కి పథకంలో కోట గుళ్ళు, గణప సముద్రం సరస్సు చేర్చడం జరిగిందని అందుకు కేటాయించిన నిధులతో త్వరితగతిన పనులు చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి తమకు తెలపాలన్నారు. కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధి కోసం తయారు చేసిన నమూనాలను ఆమె పరిశీలించారు. కోటగుళ్ళు ఆలయం వక్షాన ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను ఘనంగా సన్మానించి ఆలయ చిత్రపటాన్ని కలెక్టర్ చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం అధికారులతో కలిసి గణప సముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టపై నిర్మించే రోడ్డు, కాటేజీలు బోటింగ్ తో పాటు సాస్కి పథకంలో చేపట్టే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టనున్న పనులను 2026 మార్చి మాసాంతం వరకు పూర్తి చేయాలని ఆమె సూచించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ ,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పర్యాటక అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్ సత్యనారాయణమూర్తి, క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్, వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ డీఈ ధనరాజ్, పర్యాటక శాఖ ఎడి డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, గణపురం తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ఎంపీడీఓ ఎల్ భాస్కర్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ జి వి వి సుదర్శన్ రావుని అభినందించిన కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సభ్యులు..!

**తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 06**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్ జి వి వి సుదర్శన్ రావు దంపతులను సోమవారం సన్మానించారు. డాక్టర్ జి వి సుదర్శన్ రావు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి, అభినందించి, దంపతులను ఘనంగా సన్మానించారు. వైద్య వృత్తి తో పాటు లయన్స్ క్లబ్, జీయర్ మఠం, రెడ్ క్రాస్, ఐఎంఏ వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా డాక్టర్ సుదర్శన్ రావు సుదీర్ఘకాలంగా అనేక రకాల సేవా కార్యక్రమాలలో ముందుంటున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోమశేఖర్ పరిమి, ప్రధాన కార్యదర్శి చల్లగుళ్ల నాగేశ్వరరావు, కోశాధికారి మురళీమోహన్, కమిటీ సభ్యులు పట్టణ కెమిస్ట్ తదితరులు పాల్గొన్నారు.



# టేకుమట్ల రైతు భరోసా సంబరాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు!

**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 6.**

ప్రజాపాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి. ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా ఇస్తాం.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం సృష్టించింది.రూ.7లక్షల కోట్ల అప్పులల్లో ఉన్నా, ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.టేకుమట్ల బస్టాండ్ కూడలిలో రైతు భరోసా సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.టేకుమట్ల మండలంప్రజాప్రభుత్వ పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా రాఘవరెడ్డిపేట గ్రామంలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరెపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా, రూ.304 లక్షలతో వెల్లంపల్లి గ్రామం నుండి ఎంపేడు గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ఎంపేడు గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డును ప్రారంభించారు. వెలిశాల గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. టేకుమట్ల మండల కేంద్రంలోని యం.ఆర్.సి బిల్డింగ్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 30 మంది కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మండలానికి ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేస్తామని, మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం



కృషి చేస్తోందని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్న ఎమ్మెల్యేటేకుమట్ల బస్టాండ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సంబురాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. టపాసులు కాల్చి సంబరాలలో పాల్గొన్నారు . ఈ ప్రజా ప్రభుత్వం ఈ నెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను అమలు చేస్తుండటం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్ల పాటు పాలించిన ప్రభుత్వానికి సరైన ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, అడ్డగోలుగా కమిషన్లకు కక్కుర్తి పడి అడ్డమైన పనులు చేయడం వల్లే రాష్ట్రం అప్పుల పాలైనట్లు తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులతో ఉన్న సమయంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేసే విషయంలో ఎక్కడా తగ్గడం లేదన్నారు. రూ.22 వేల కోట్లతో రెట్కతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో 40 మంది జర్నలిస్టు లకి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్...

### సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యకి మంత్రి పొన్నం ప్రభాకర్ చెక్

**హుస్నాబాద్ జనవరి 6 తెలంగాణ కేసరి ప్రతినిధి**

జర్నలిస్టుల పట్టాలు పంపిణీ చేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేసిన హుస్నాబాద్ జర్నలిస్టు లు..కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో ఎమ్మార్వో ,ఇతర ముఖ్య నేతలు ,అధికారులు...మంత్రి పొన్నం ప్రభాకర్ఇళ్ల పట్టాలు పొందుతున్న జర్నలిస్టు లకి శుభాకాంక్షలు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టు లు పని చేయాలి హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టు లకి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెప్పిన .హుస్నాబాద్ లో ఇంకా ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టు ల సమస్య పరిష్కారం చేస్తాం..ఇతర మండలాల్లో ఉన్న జర్నలిస్టు లకి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఆర్డీవో ఇతర అధికారులతో



సమన్వయం చేసుకోవాలి.నేను ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అక్కడి ప్రజా ప్రతినిధులు , అధికారుల సహకారంతో జర్నలిస్టు ల అందరికి ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తా .నియోజకవర్గ అభివృద్ధిలో నాతో పాటు మీకు బాధ్యత ఉంది..ప్రజా సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకురండి

# రైతులకు ఎకరానికి 15000 రైతు భరోసా వచ్చేవరకు ఉద్యమిస్తాం!

### సట్ల రవి గౌడ్ టేకుమడ్ల మండలం అధ్యక్షుడు

**తెలంగాణ కేసరి జయ శంకర్ భూపాలపల్లి జనవరి6.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ నిరసన ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తానని హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చినందుకు నిరసనగా సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు %ఽ% వరంగల్ రూరల్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి ఆదేశానుసారం మండల కేంద్రంలో మహా నిరసన ధర్నా చేయడం జరిగింది అని అన్నారు.ప్రభుత్వం మెడలు వంచి రైతులకు ప్రతి ఎకరాకు 15 వేల రూపాయలు ఇచ్చేదాకా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటాం అని అన్నారు.అక్కరకు రాని ఇందిరమ్మ భరోసా-రైతు భరోసాలో రైతనే మాయం చేసిన కాంగ్రెస్ మొక్కిన ఒక్క పథకం ఇయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం మోసానికి మారు పేరు కాంగ్రెస్ ధోకాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కార్ రైతుద్రోహి ముఖ్యమంత్రి రేవంత్రైతుల వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం ఒడ్డెక్కి తెడ్డుచూపిన ఇందిరమ్మ రాజ్యం. అన్నింటా మోసం .. వరంగల్ డిక్లరేషన్ అబద్ధం రాహుల్ ఒరుగల్లు ప్రకటన ఒక బూటకం అని అన్నారు.ప్రచారం రూ.15 వేలు-అమలుచేస్తామంటున్నది రూ.12 వేలు సిగ్గు సిగ్గుఇది సర్కారు



కాదుమోసగాళ్ల బెదిరింపుల మేళాఅబద్దానికి అంగీ లాగు వేస్తే అది కాంగ్రెస్ మోసానికి మేకప్ వేస్తే అది కాంగ్రెస్ అనిఅన్నారు.ఈ నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ,ధర్నా

**తెలంగాణ కేసరి ఆర్మూర్ డివిజన్ జనవరి 6**



కమ్మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి రామారావు, బాల్కొండ శాసనసభ సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కమ్మర్పల్లి జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ కమ్మర్పల్లి మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్ మాట్లాడుతూ,, ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీశాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి రెండు పంటలకు పదివేల రూపాయలు ఇస్తే నిలదీసినట్టు ఇస్తున్నారన్నారు , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు వెంటనే ఎకరానికి 15వేల రూపాయలు ఇస్తామని రేవంత్ రెడ్డి అప్పుడు అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరము గడిచిన ఇప్పటివరకు రైతులకు రైతుబంధు రాలేదన్నారు ఖరీఫ్ కు రైతుబంధు లేదు రబీకి రైతుబంధు లేదు ఇప్పుడేమో 15 వేల కు బదులు 12 వేల రూపాయలు ఇస్తామనడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమే అని మండిపడ్డారు . ప్రతి కౌలు రైతులకు తక్షణమే ఎకరానికి 15000 రూపాయలు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిన్నారెడ్డి అన్నారు.కార్యక్రమంలో తాజా మాజీ గ్రామ సర్పంచ్ గడ్డం స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు సరేందర్, తాజా మాజీ ఎంపిటిసి మైలారం సుధాకర్, పిప్పెర అనిల్, నరేందర్, తాజా మాజీ వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కొత్తపల్లి రఘు కోఆర్డినేటర్ బద్దం పెద్ద రాజేశ్వర్, బిఆర్ఎస్ మండల నాయకులు రాజా గౌడ్ సంత రాజేశ్వర్, రెంజర్ల మహేందర్, వేముల శీను తీగల హరీష్,కొమ్ముల రాజేందర్, నవీన్, కిరీటి, సుంకరి మురళి పాల్గొ రవికిరణ్.. తదితరులు పాల్గొన్నారు......

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం.

**తెలంగాణ కేసరి ఆర్మూర్ డివిజన్ జనవరి 6**

బాల్కొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినందున ఈరోజు బాల్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చరిత్రలో ఎవరు ఆలోచన చేయని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిలేని నిరుపేదలకు ఏట 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం పట్ల ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా అమలు చేసినట్లే పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల బాల్కొండ నియోజకవర్గ ప్రజానీకం తరఫున ఆయన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్పల్లి ఏఎంసీ చైర్మన్ పాలెం నరసయ్య వేల్పూర్ ఏఎంసి చైర్మన్ ముత్యంరెడ్డి కమ్మర్పల్లి మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు సుంకేట్ రవి అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# జిల్లాలో పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత

### – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 6**

సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్ నల్లమల అడవి ప్రాంతంలోని మల్లేశ్వరం, అమరగిరి ఐలాండ్ లను టూరిజం లాంచ్ లో ప్రయాణించి పర్యటక ప్రదేశాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. కొల్లాపూర్ ప్రాంతంలోని నల్లమల అటవీ ప్రాంతంలో సుందరమైన పర్యాటక ప్రదేశాలను గుర్తించేందుకు టూరిజం శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందులో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న పలు పర్యాటక ప్రదేశాలను ,పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి గతంలో మంత్రుల బృందం పర్యటించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. పర్యావరణం పట్ల ప్రజలకు అవగాహనతో పాటు, ఆహ్లాదాన్ని ఇవ్వడానికి అటవీ ప్రాంతాలలో టూరిజం ఏకో పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నల్లమల అడవి ప్రాంతం, కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్, మల్లేశ్వరం, అమరగిరి ఐలాండ్ ప్రదేశాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను కలెక్టర్ పరిశీలించారు. మల్లేశ్వరం ఐలాండ్ కూడా ఒక ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా గుర్తించబడింది. ఈ ఐలాండ్ ప్రదేశం పర్యాటకుల కోసం సందర్శనీయమైన ప్రదేశంగా ఉండటం తో, ఇక్కడ మరింత పర్యాటక సేవలు అభివృద్ధి చేసే దిశలో ప్రణాళికలు ఉన్నాయి. ఐలాండ్ పరిసర ప్రాంతాలలో పర్యాటక భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రదేశంలో అవసరమైన సేవలు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ సూచించారు.పర్యాటక శాఖ మంత్రి



జూపల్లి కృష్ణారావు చొరవతో నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు సందర్శనీయ స్థలాలను కూడా పర్యటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.. జిల్లా పర్యాటక ప్రదేశాల అభివృద్ధిలో అనేక అవకాశాలు ఉన్నాయి. అవి అడవి ప్రాంతాలు, శక్తి క్షేత్రాలు, జలక్రీడలు, సాహస చర్యలు, ఆహార పర్యాటకం వంటి విభాగాలను ఒకచోట కేంద్రీకరించడం ద్వారా మరింత ఆకర్షణీయంగా మారవచ్చు అన్నారు. .జిల్లాలో పర్యాటక అభివృద్ధితో జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు పర్యాటక ప్రదేశాల్లో ఉన్న ప్రజల జీవనస్థితిగతులు కూడా ఆర్థికంగా మెరుగుపడతాయని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ తహసీల్దార్,విష్ణు వర్ధన్ రావు,పెంట్లవెల్లి తహసీల్దార్ జయంతి ఎఫ్ ఆర్ ఓ చంద్ర శేఖర్ , టూరిజం జిల్లా అధికారి కల్వరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**2 పంప్ హౌస్ పనులు పూర్తి,**
**13396ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ..**
**పెండింగ్ పనులను రెండు వారాలలో పూర్తి చేయాలి.**

**రామగుండం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**తెలంగాణ కేసరి, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,జనవరి 06:**

రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం ముర్మూరు గ్రామంలోని రామగుండం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 70 కోట్లతో చేపట్టిన రామగుండం ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను రెండు వారాల లోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రామగుండం ఎత్తిపోతల పథకం పరిధిలో ముర్మూరు వద్ద ఉన్న పంప్ హౌస్ ద్వారా 12 వేల 146 ఎకరాలు, కుక్కల గూడూర్ వద్ద ఉన్న పంప్ హౌస్ ద్వారా 1250 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని,



ప్రాజెక్టుకు సంబంధించి మేజర్ పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. పెండింగ్ పనులు పూర్తయిన వెంటనే మంత్రి సమయం తీసుకొని ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ ఈఈ స్వామి, డీఈ శరత్ బాబు, ఏ ఈ ఈ కార్తీక్ తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి!

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 6.**

ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 36 వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రజల నుండి వచ్చిన 36 దరఖాస్తులను పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా



ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించి, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక నే బిఆర్ఎస్ ధర్నా

**తెలంగాణ కేసరి వలిగొండ జనవరి-06**

మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కొందరు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక రోడ్లమీదకి వచ్చిధర్నాలో,ధర్నాలు,నిరసనలుచేస్తున్నారని ఒక సంవత్సరం పదవి లేక ఉండలేకపోతున్నా బిఆర్ఎస్ లీడర్లు పది సంవత్సరాలు పరిపాలనలో తెలంగాణ ప్రజలను పట్టించుకోలేని బిఆర్ఎస్ ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీ పైన ఏదో ఒక విషయం పైన బురదజల్లే ప్రయత్నం చేస్తుందని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేస్తుందని, అవకాశం ఉంటే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే



అభివృద్ధి పనులకు తోడ్పాటు ఉండాలని లేనిపోని అబద్ధాలతో తెలంగాణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని మీడియా ద్వారా హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,కుంభం విద్యాసాగర్ రెడ్డి,గరిసె రవి, చెరుకు శివయ్య గౌడ్,ఆర్ శంకరయ్య,బత్తిని పాండు గౌడ్,కొండూరు అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
మంగళవారం 7 జనవరి 2025

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### -సీఐ బత్తుల సత్యనారాయణ



**తెలంగాణ కేసరి ఇల్లందు జనవరి 06**
జిల్లా ఎస్పీ మరియు ఇల్లందు డీఎస్పీ ఎన్ చంద్రభాను ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు సోమవారం హెచ్చరికను జారీ చేశారు. పట్టణంలో సంక్రాంతి పండుగకు ఎవరైనా వ్యక్తులు జూదమాడిన, జూదం నడిపించినా, కోడిపందాలు మరియు అసాంఘిక కార్యక్రమాలు చేయుట నేరమని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాటుపడినా లేదా ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకొని, వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని సీఐ బత్తుల సత్యనారాయణ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు జనవరి 10 లోపు మైనారిటీలు దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ

**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 06**
జనవరి 10 లోపు మైనారిటీలు బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ పోటీ పరీక్షలైన గ్రూప్ -1 ప్రిలిమ్స్, గ్రూప్-2, గ్రూప్ -3 , గ్రూప్ -4 పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమీషన్, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో 4 నెలల పాటు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ, కుల ధృవీకరణ, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) జతచేసి జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో జనవరి- 10వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్



**తెలంగాణ కేసరి,రామన్నపేట,జనవరి 06**
రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి రూ. 12 వేలు ఇస్తామని రైతులను మోసం చేసిందని టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం అన్నారు.అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న రైతు భరోసా ఇవ్వలేదని,పూర్తిస్థాయిలో రైతుల రుణాలు మాఫీ చేయలేదని విమర్శించారు.రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని,సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని,రైతులను మోసం చేసిందని సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

## ఘనంగా యూకో బ్యాంక్ 83వ సెలెబ్రెటీ ఫౌండేషన్ డే



**హుస్నాబాద్ జనవరి 6 తెలంగాణ కేసరి ప్రతినిధి.**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని యూకో బ్యాంక్ 83వ సెలబ్రిటీ ఫౌండేషన్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్ క్యాషియర్ రామచంద్రం ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ మాట్లాడుతూ. హుస్నాబాద్ పట్టణంలో యూకో బ్యాంకు సేవలు నియోజకవర్గ పట్టణ ప్రజలుఅందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అశోక్ గంగిశెట్టి గాంధీ పిడిశెట్టి రాజు సూరం శ్రీనివాస్అసిస్టెంట్ మేనేజర్ దేవయ్య.రామకృష్ణ వెంకటరెడ్డి కన్నోజు శ్రీనివాస్సం ధ్య వరలక్ష్మి బ్యాంకు సిబ్బంది మమత మార్క శ్రీనివాస్
కన్నోజు శ్రీనివాస్ రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కు సౌండ్ సిస్టమ్ వితరణ

**తెలంగాణ కేసరి ఆర్మూర్ డివిజన్ జనవరి 6**
కమ్మరపల్లి మండలంలోని చౌట్ పల్లి ఉన్నత పాఠశాలకు దాతలు 35 వేల రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టమ్ ను అందచేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఇ ఒ ఆంధ్రయ్య కు దాతలు అంప్లిఫైర్ సౌండ్ బాక్స్ లు కేబుల్ లను అందచేశారు. ఈ సందర్భంగా ఆంధ్రయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కి దాతల సహకారం ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు తమను ఎంతో ప్రోత్సహిస్తాయని అన్నారు. పాఠశాల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి మరికొందరు ముందుకు రావడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు. సౌండ్ సిస్టమ్ ఇచ్చిన దాతలు నాగరాజు, రాకేష్, తిరుమలేష్,నరేష్, పోషన్న, రాజేశ్వర్, గజానంద్ లను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు



## రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మంజా నిషేదం

### చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు.. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.



**తెలంగాణ కేసరి, పెద్దపల్లి జిల్లా, జనవరి 06:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఒక ప్రకటన లో తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు రామగుండము పోలీస్ కమీషనరేట్ లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని సీపీ తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## ఖని వన్ టౌన్ పరిధిలో ఆకతాయిలు అరెస్టు: సీఐ ఇంద్రసేనారెడ్డి



**తెలంగాణ కేసరి, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 06:**
గోదావరిఖని స్థానిక హనుమాన్ నగర్ వీధిలో ఆదివారం రోజున ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి అకారణంగా సీసీ కెమెరను, ఆటోను ధ్వంసం చేసినట్టుగా దరఖాస్తు రావడంతో దానిపైన కేసు నమోదు చేసి గోదావరిఖని వన్ టౌన్ పోలీసు ఆధ్వర్యంలో విచారణ చేపట్టడం జరిగింది. సీసీ కెమెరా ఆధారంగా ఆటోను, సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన వ్యక్తులను తాంద్ర విశ్వతేజ, గడ్డం అరుణ్ కుమార్, పట్ల సాయి తేజలు ధ్వంసం చేసినట్టుగా గుర్తించి వారిని అరెస్టు చేయడం జరిగింది. ఇందులో తాంద్ర విశ్వతేజ యొక్క పుట్టినరోజు శనివారం రోజు అయినందున బర్త్డేని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం తన స్నేహితులైన అరుణ్ కుమార్, సాయి తేజ లకు పార్టీ ఇచ్చి ముగ్గురు కలిసి మద్యం మత్తులో హనుమాన్ నగర్ వీధిలోని సీసీ కెమెరాలు, ఆటోను ధ్వంసం చేయడం జరిగింది సిఐ ఇంద్రసేనారెడ్డి వివరించారు.

**ప్రజలందరికీ పోలీస్ శాఖ విజ్ఞప్తిలి**
ఈ సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ప్రజలకి ముఖ్యంగా యువతకు ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని అర్ధరాత్రి బయట తిరగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**తెలంగాణ కేసరి మంచిర్యాల జనవరి 6**
రాష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరామహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీలోని వీరాంజనేయ గ్రామసంఘం-రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లాఅదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలఅధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వంఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్నిరకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్దిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాలశిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నంబర్లో సంప్రదించవచ్చని, ప్రజలు ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**తెలంగాణ కేసరి మంచిర్యాల జనవరి6**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లాకలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు,హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం పొట్యాల గ్రామానికి చెందిన తిరుమలేష్,అర్క నారాయణలు పొట్యాల్, కొంపల్లి గ్రామాలలో దాదాపు 300 జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం పొట్యాల నూతనగ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం పెద్దపేట గ్రామానికి చెందినఅరికిల్ల విజయ తాను కూలీ పని చేసుకుంటూ తడకల ఇంటిలోనివసిస్తున్నామని, తమకు ఒక ఇల్లు మంజూరు చేయాలనికోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన జాడి (వడాల) పెంటయ్య తనకు గల వ్యవసాయ భూమి నల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కాసిపేట మండల కేంద్రానికి చెందిన బన్న రోషిత్కుమార్ సరైన సమాచారం లేకపోవడంతో సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో తన వివరాలు ఇవ్వలేకపోయానని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల జిల్లాకుచెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు, 6గ్యారంటీలను కళాజాతల ద్వారా ప్రజలలోకి తీసుకువెళుతున్నామని, తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనికోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన గురుండ్ల చంద్రుమెర గొర్లపల్లి గ్రామశివారులో గల తన భూమి ఆర్ఆర్ కొత్త కాలనీలో పోయినట్లుగా చూపుతుందని, తన భూమిలో ఎలాంటి భూసేకరణజరుగలేదని, ఈ విషయమై విచారించి తనకు పట్టా పాస్ పుస్తకం ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామానికి చెందిన కుశ్నపెల్లి వనిత తాను ఇంటర్, టి.టి.సి. పూర్తి చేస్తానని, తనకు ఉపాధికల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ది నేషనల్ అంబేద్కర్ సేన సంస్థ ప్రతినిధులు తమ దరఖాస్తులో మందమర్రిలోవైద్య కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. నస్పూర్ మండలం ఆర్ఆర్ కాలనీ-సింగాపూర్కు చెందినఅట్కపురం రాయమల్లు తనకు గ్రామంలో ఉన్న భూములు సింగరేణి సంస్థ ఓపెన్కాస్టులో కోల్పోయామని, తన కుమారుడికి సింగరేణిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికార్యక్రమంలో 29 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే విధంగా
సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలికట్టలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**తెలంగాణ కేసరి తొర్రూరు ప్రతినిధి జనవరి 6**
తొర్రురు మండలం వెలికట్ట గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ శిబిరంనకు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ఎన్ మాధవి వి ఏఎస్ తొర్రూర్ శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 58 పశువులు రాగా 19 ఎదుకు రాని, 31 దూడలకు నట్టల నివారణ మందులు 9 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు శిబిరంలో పాడి రైతులకు మినరల్ మిక్చర్, నట్టల మందు, క్యాల్సియం ఉచితంగా పంపిణి చేయడం జరిగింది కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ విజయ్ భాస్కర్ తొర్రూర్ ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం.అనిల్ గోపాల మిత్రులు ఎస్డి యాకూబ్ పాష సింగారపు మధు ,గ్రామ పాడి వెలికట్ట రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



## ఆటో డ్రైవర్ల నిస్వార్ధ సేవ

### రోడ్డు మరమ్మతులతో సామాజిక బాధ్యతకు నిదర్శనం



**జహీరాబాద్,తెలంగాణ కేసరి,జనవరి 06:**
కోహీర్ మండలం పిచర్యగడిలో ఆటో డ్రైవర్లు సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతు చేసి,ప్రయాణికుల ఇబ్బందులను తీర్చారు.రాత్రివేళ ప్రమాదాలకు కారణమైన రహదారి పక్కన ఉన్న గడ్డిని జెసిబి సహాయంతో తొలగించారు.ఈ ప్రయత్నానికి గ్రామ పెద్దలు,యువకులు సహకరించి,డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించారు.ఈ నిస్వార్థ సేవ స్థానికులను ఆశ్చర్యపరచడంతో పాటు అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



**తెలంగాణ కేసరి వలిగొండ జనవరి-06**
వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోక ధర్నా సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము రైతు భరోసా పై అన్ని అబద్ధాలే మాట్లాడుతుందని గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను నిలదీయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ధర్నానిర్వహించినామని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రైతులకు రైతు భరోసా15000 రూపాయలు ఇస్తా అని మాట ఇచ్చి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత ఇప్పుడు మాట తప్పి 12000 ల రూపాయలు రైతు భరోసా ఇస్తా అనడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగాల వెంకన్న గౌడ్,మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, దేగల పాండు యాదవ్,మండల నాయకులు మమతా నరేందర్ రెడ్డి,మద్దెల మంజుల నాగరాజు,కొమిరెల్లి సంజీవరెడ్డి,సురకంటి వెంకటరెడ్డి,పట్టణ అధ్యక్షులు అప్రోచ్,కొమురెల్లి బాలకృష్ణారెడ్డి,రమేష్,బొడిగెలింగస్వామి,గంగదారి ఆశయ్య,ఐటిపాముల ప్రభాకర్,కాసుల పెదుల్లు గౌడ్,బాలు గౌడ్,రామ్ చందర్ పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**తెలంగాణ కేసరి వలిగొండ జనవరి-06**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో టి ఎస్ యు టి ఎఫ్ 2025 వ సంవత్సర క్యాలెండర్ ను మండల విద్యాధికారి ఎస్.భాస్కర్ చారి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు,మండల అధ్యక్షులు సుర్కంటి అనిత, ప్రధాన కార్యదర్శి నాగిళ్ళ వెంకటేశ్వర్లు, ఉపాదక్షులు ఐ.కనకదుర్గ,ఏ.శ్రీనివాస్,కోశాధికారి, టి భిక్షపతి,నాయకులుకెసైదారెడ్డీ,పి.లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తెలంగాణ కేసరి తాండూర్ టౌన్ జనవరి 06**
తాండూరు మండలం చంద్రవంచ గేటు వద్ద వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు అయ్యప్ప స్వాములు ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే అయ్యప్ప స్వాములతో మాట్లాడారు ఆలయ అభివృద్ధికి అలాగే అయ్యప్ప స్వాముల సన్నిధానం కొరకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ కేసరి మంచిర్యాల జనవరి 6**
జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధిసంస్థ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మీ- సేవలో నిర్ణీత తేదీలలో స్లాట్ బుక్ చేసుకుని, నూతనసర్టిఫికెట్, కాలపరిమితి పూర్తి అయిన వారు రెన్యువల్ కొరకు సకాలంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించేసదరం శిబిరాలకు హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 9, 17, 22, 30 తేదీలలో శారీరక వికలాంగులు-ఆర్థో (60), 20వతేదీన మూగ, చెవుడు (50), 24న కంటిచూపు (25), 28న మానసిక వికలాంగులు (50) లకు పరీక్షలు నిర్వహించడంజరుగుతుందని తెలిపారు. మీ-సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని వెయింట్ లిస్టు నందు ముందు ఉన్న వారి మొబైల్‌నంబర్కు సదరం క్యాంపు రావలసిన తేది మెసేజ్ వస్తుందని, మెసేజ్ వచ్చిన వారు మాత్రమే కేటాయించిన తేదీలలో సదరంశిబిరానికి సంబంధిత పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సదరం ధృవపత్రం కాలపరిమితి ముగిసి రెన్యువల్ కొరకు ఈనెల 8వ తేదీన ఉదయం 11.30 గం॥లకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని,అభ్యర్థులు సకాలంలో శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

తెలంగాణ కేసరి

మంగళవారం 07 జనవరి 2025

# బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి




– బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్..

**తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 6:**
శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి 28 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్ ను 42 శాతం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి విస్మరించారన్నారు. బీసీ కమిషన్ కు తాను కలిసి జనాభా ధమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించి మోసం చేశారన్నారు. ఈ లెక్కన ఐదు సంవత్సరాలకు లక్ష కోట్లు బీసీలకు కేటాయించాల్సి ఉందన్నారు. బీసీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేసినందున వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం నేర్పించాలన్నారు. 10 సంవత్సరాల కాలంలో బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయిన తర్వాత మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ కవితకు సోయి లేదా అని ప్రశ్నించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు జనాభా మేరకు రిజర్వేషన్లు ప్రకటించనట్లయితే ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. మంగళవారం అన్ని మండలాలలో బిజెపి ఓబీసీ తరఫున తహసిల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గద్దెనెక్కి మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రచ్చ సుదర్శన్, బండారి దేగాం యాదగిరి, కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, ఓ బి సి నియోజకవర్గ కన్వీనర్ గంగోనే వినోద్, మండల అధ్యక్షుడు విగ్నేష్, పట్టణ అధ్యక్షుడు బాశెట్టి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు పోహార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి నిర్వాహణలో అధికారుల నిర్లక్ష్యం...!




**జహీరాబాద్,తెలంగాణ కేసరి,జనవరి 06:**
ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం మొగుడంపల్లి మండలంలో సరైన విధంగా నిర్వహించబడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.రెవెన్యూ శాఖ మినహా ఇతర శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకాని పరిస్థితి నెలకొనగా,ప్రజలు తమ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మరిగమ్మ మోతిమాత జాతరకు హరీష్ రావుకు ఆహ్వానం



**జహీరాబాద్,తెలంగాణ కేసరి,జనవరి 06:**
సిద్దిపేట శాసనసభ్యులు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు మరిగమ్మ మోతిమాత జాతర మహోత్సవానికి ఆహ్వానించడం జరిగింది.ఈ జాతర ఈ నెల 12,13 తేదీల్లో ఉప్పర్ పల్లి తండా జరుగనుంది.ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ కేశు సింగ్ రాథోడ్,కమిటీ సభ్యులు,బంజారా నాయకులు శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి లతో కలిసి హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రికను అందజేశారు.కార్యక్రమంలో మోతిమాత వైస్ ప్రెసిడెంట్ నారాయణ ఝూధవ్,మాజి సర్పంచ్ లు గోపాల్,బానోత్,రామ్ శెట్టి,లింబాజీ,బంజారా నాయకులు శంకర్ నాయక్,చంద్రశేఖర్,దేవిదాస్ ఝూధవ్, లక్ష్మణ్,స్వామి చందర్ పాల్గొన్నారు.

## మరోసారి సర్వే చేయాలని ఎంపిడిఓకు వినతి

– ఇంటింటికి కుటుంబ సర్వే ముందస్తు సమాచారం లేక పోవడం వల్ల సర్వే చేయలేకపోయారు



**తెలంగాణ కేసరి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 06:**
ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా విర్వహించిన ఇంటింటికి కుటుంబ సర్వేలను గ్రామ పంచాయతీ సిబ్బం ది, ఇందిర క్రాంతి పథం సిబ్బంది చేయడం జరిగింది.ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల చాలా మంది సర్వే చేయించుకో లేకపోయారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ ని అడిగగా చేస్తామని అన్నారు.ఆ వెంటనే సమాచారం లేకుండా ఉపాద్యాయులు వచ్చి వివరాలు నమోదు చేసుకొని వెళ్లారు.అధికారులను అడిగితే గ్రామ పంచాయతీ లో అడగమని అన్నారు. కానీ గ్రామ పంచాయతీ సెక్రటరీ వద్ద సరైన సమాచారం లేదు.మరొక్కమారు మానవతాదృక్పదం తో ఆలోచించి సర్వే చేసుకోలేని వారికి మరో అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బన్న లక్ష్మన్ దాస్, ,ఉత్తురి సత్తయ్య,ఏనుగు తిరుపతి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన ఏబివైఎంఎస్ నాయకులు



**తెలంగాణ కేసరి,యాదాద్రి భువనగిరి,జనవరి 06**
సనత్ నగర్ శాసనసభ్యులు,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ సంఘం నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్,జిల్లా యూత్ ప్రెసిడెంట్ ముఖ్యర్ల సతీష్ యాదవ్,ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ యాదవ్,నక్కల చిరంజీవి,ఆకుల నరేష్ యాదవ్,శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచయతీ ఏర్పాటు చేయాలని కలెక్టరుకు వినతి



**తెలంగాణ కేసరి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 06:**
నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని బట్వ్యాన్పల్లి గ్రామ ప్రజలు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. బట్వ్యాన్ పల్లి పంచయతిలో రెండు పోలింగ్ భుతులు ఉన్నయని సుమారు 1800 ఓటర్స్ ఉన్నయని, గ్రమంలో బి సి, ఎస్ సి, ఎస్ టి కులాల వారు ఉన్నారు. గ్రామ పంచమతిను రెండు గ్రామ పంచయతిలుగా విభజించి బట్వ్యాన్పల్లి 64 భూతు నంబర్, మన్నెగుడెం 69 భూతూ నంబర్ పంచమతీలుగా ఏర్పటు చెయగలరని కోరారు.

## న్యూ హేమానగర్ ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ జనవరి 6 తెలంగాణ కేసరి**
బోడుప్పల్ న్యూ హేమ నగర్ ముదిరాజ్ సంఘం -2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మకు సుగుణ బాలయ్య, 22 డివిజన్ కార్పొరేటర్ దొంతర బోయిన మహేశ్వరి కృప సార్, బొమ్మకు బాలయ్య, ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షురాలు మన్నే రేవతి, మేడ్చల్ జిల్లా మురారి సంఘం అధ్యక్షులు దొంతర బోయిన కృపా సార్, ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకుడు దొంతరబోయిన ఆనందబాబు ముదిరాజ్,న్యూ హేమనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె అంజయ్య, జనరల్ సెక్రెటరీ దొంత బోయిన శ్రీనువాసు, సురేష్ దైవదిని బిక్షపతి ముదిరాజ్ సంఘం సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో పోలీసులు న్యాయవాదుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



**తెలంగాణ కేసరి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 06:**
బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్-2 గ్రౌండ్ లో ఆదివారం పోలీసులు, న్యాయవాదులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. న్యాయవాదుల టీం కెప్టెన్ గా బెల్లంపల్లి సివిల్ జడ్జి జె. ముఖేష్, పోలీస్ టీం కెప్టెన్ గా ఏసీపీ ఏ.రవికుమార్ లు వ్యవహరించారు. న్యాయవాదుల టీంలో చిప్ప మనోహర్, చేను రవికుమార్, మాదరి రాకేష్, అనిల్, సుధాకర్, రాజు, జూబైర్, సందీప్, అహ్మద్, సతీష్, ఆదిత్యలు ఆడగా, పోలీస్ టీంలో సిఐలు ఎన్. దేవయ్య, సయ్యద్ అఫ్జలొద్దిన్, కుమారస్వామిలతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు ఆడారు. మ్యాచ్ లో పోలీస్ టీం, న్యాయవాదుల టీంపై విజయం సాధించింది. గెలుపొందిన పోలీస్ టీం ను సివిల్ జడ్జి జె.ముఖేష్ అభినందించి ఏసీపి రవికుమార్ నేతృత్వంలో పోలీస్ టీంకు ట్రోఫీని అందజేశారు.

## విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించాలి




**తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గ ప్రతినిధి జనవరి 6**
కొణిజెర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం, సిగ్గు పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా లివి కెన్ లెర్న్లి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు.(ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఎం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆస్ర , పవిత్ర దీక్షిత్ , ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే. జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీచేయనైనది.

## ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం: ప్రజావాణికి 52 ఫిర్యాదులు స్వీకరణ





**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 6**
రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి (52) ఫిర్యాదులు ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలనిఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ 21, ఇతర శాఖలకు – 31, మొత్తం 52 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
మంగళవారం 07 జనవరి 2025

# ప్రణాళిక బద్ధంగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి

## -వికాస్ నీతి యాప్... ఆవిష్కరణలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, జనవరి 6, (తెలంగాణకేసరి):** మల్కాజిగిరి నియోజక వర్గంలోని సమస్యలనుప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తున్నాననిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం క్యాంపు తన కార్యాలయంలో ఎమ్మెల్యే వికాస్ నీతి యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు ప్రణాళిక బద్ధంగా సకాలంలో పరిష్కరించేందుకు వికాస్ నీతి అనే యాప్ దోహదపడుతుందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో అంటేనే సమస్యల వలయంగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని తెలిపారు. ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను ఉన్నతాదికారులు, సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. శాసనసభలో గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ సమస్య తాను ప్రస్తావించగా పరిష్కారమైందన్నారు. నార్త్ హైదరాబాద్ ప్రజలకు మెట్రో రైల్ ఆవశ్యకతను తాను ప్రస్తావిస్తే, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డి.పి.ఆర్. లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. పేద బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ పంపిణీలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రస్తావించిన వెంటనే బ్రాహ్మణ పరిషత్ కు వైస్ చైర్ పర్సన్ గా శైలజ రామయ్యర్ ను నియమించారని చెప్పారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా నేను గళం వినిపిస్తే సంబంధిత మంత్రి సానుకూ లంగా స్పందించారని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలు కష్టపడి కొనుకున్న ఆస్తులపై హక్కును కోల్పోతారని ప్రస్తావించగా, సానుకూలం గా స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడించిందన్నారు. అదే విధంగా తనకు ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు తన దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే టోల్ గేట్ ల వద్ద ఆర్. యూ.బి.లు నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఏడాది కాలంగా పక్కా ప్రణాళికతో అవసరమైన అన్ని అనుమతులు సంబంధిత శాఖల నుండి తీసుకు రావడంతో సక్సెస్ అయ్యానని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి చేశా నని, ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడేందుకు విశేషంగా కృషి చేస్తున్నానని తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్, అల్వాల్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తు న్నందుకు గర్వంగా ఉందన్నారు.

ఇటీవల 8 కోట్ల రూపాయలను విద్యుత్ సంబంధిత సమస్యలు అనగా అదనపు సబ్ స్టేషన్ , కొత్తగా 100 ట్రాన్స్ఫర్మర్లు, 22 కిలోమీటర్ ల మేరకు త్రీ ఫేస్ వైరింగ్ మార్పిడి, గౌతమ్ నగర్ మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు, మహీంద్రా హిల్స్ లో భారీ 5ఎంఎల్ రిజర్వాయర్ నిర్మాణానికి విశేష కృషి చేసి సాధించు కున్నామన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై లోతుగా అధ్యయనం చేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని చెప్పారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల సమస్యలపై పోరాటం చేస్తున్నానని, తుర్కపల్లి గ్రామాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు ఆర్మీ మరియు బల్దియా అధికా రులతో సమీక్ష నిర్వహించా మని త్వరలో పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళల్లో రేషన్ కార్డుల పంపిణిలో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అన్నారు.

# సింగోటం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి జూపల్లి కృష్ణారావు

## మంత్రి తో పాటు కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 6** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగ్ఓటం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రీకారం చుట్టారు. పిల్లలకు కుటుంబమే మొదటి బడి తల్లిదండ్రులే తొలి గురువులు వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకమని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా కార్యకలాపాల్లో పాల్గొనాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సింగోటంలో రూ. 40 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఆధునీకరించిన ప్రాథమిక, జడ్పీహెచ్ఎస్ భవనాలను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన చర్చిద్దాం విద్యార్థుల భవిష్యత్ కోసం కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. పిల్లల ఉన్నత చదువులు, వారి భవిష్యత్ కోసం ప్రభుత్వం పరంగా చేయాల్సింది ఎంటీ?, మీరేం చేయాలో సలహాలు సూచనలు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. త్రిభుజ, వృత్త వైశాల్యాన్ని ఎట్లా కొలుస్తారని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో నాణ్యమైన విద్యా బోధన అందిస్తామని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులతో వీటిని తీర్చిదిద్దుతామని అన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధుల్లో రూ. 8 కోట్లు విద్యాభివృద్ధికే కేటాయించినట్లు చెప్పారు. సంస్కారవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే విద్యార్థులకు చిన్ననాటి నుంచే విలువలతో కూడిన విద్య అందించాలని మంత్రి చెప్పారు. అందుకు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని ప్రతి విద్యార్థి చదువు పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. సంస్కృతి ద్వంసమైంది. ప్రస్తుత సమాజంలో ఎన్నో పెడధోరణులను చూస్తున్నామని, వీటన్నింటికి ప్రధాన కారణమని మన సంస్కృతి ద్వంసం కావడం, విలువలు నశించడమే అని అన్నారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం, నడవడిక కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందరి ఆలోచన ధోరణులు మారాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఉద్ఘాటించారు. సమయపాలన, సరియైన ప్రణాళికలతో చదువుల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. సాంకేతికతను సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని కోరారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు ఆంగ్ల దినపత్రికలకై తక్షణమే దినపత్రికలు తెప్పించేలా మంత్రి పదివేల రూపాయలను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి ఉన్నత ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల దినపత్రికలతో పాటు డిక్షనరీలను అందించేందుకు మంత్రి నిధుల నుండి ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు సూచించారు. సింగోటం గ్రామంలో ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సిఎస్ఆర్ నిధుల నుండి మంత్రి ఒక కోటి రూపాయలను మంజూరు చేసేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. తద్వారా విద్యుత్ ఇంటి అవసరాలతో పాటు ప్రతి నెల ప్రతి ఇంటికి 3 వేల రూపాయల ఆదాయం కూడా సమకూరుతుందని 3కేవి సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాట్లకి కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సింగోటం ఉన్నత పాఠశాలను తాను గతంలో సందర్శించినప్పుడు అనేక సమస్యలు ఉన్నాయని, ప్రస్తుతం మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో పాఠశాలలకు గదుల నిర్మాణంతోపాటు ప్రాంగణం ఎంతో అభివృద్ధి చెందిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, తల్లిదండ్రులు కూడా ప్రతి మూడో శనివారం పాఠశాలలో నిర్వహించే తల్లిదండ్రుల సమావేశానికి హాజరై విద్యార్థుల విద్య బోధన ప్రమాణాలను పరిశీలించాలని, పాఠశాలలను అప్పుడప్పుడు సందర్శించి ఉపాధ్యాయుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య దొరుకుతుందని అందుకు అనుగుణంగానే జిల్లా మంత్రివర్యులు విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రతి సమావేశంలో విద్య పైనే మంత్రి దృష్టి కేంద్రీకరించారని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంత నుండి వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా విద్యను అభ్యసించేందుకు కృషి చేయాలని, విద్యతోటే సమాజంలో గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, పి ఆర్ ఈ ఈ శ్రీనివాస్, సింగోటం మాజీ సర్పంచ్ వెంకటస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు కృషి

## -: కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి, జనవరి 6, (తెలంగాణకేసరి):** గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు సోమవారం డివిజన్ పరిధిలోని వాణీ నగర్ తదితర ప్రాంతాలలో ఆమె పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వాణీనగర్ లో డ్రైనేజీ ,రోడ్లు, మంచి నీటి సమస్యతోపాటు మౌలిక వసతులు కల్పిస్తా నని ఆమె కాలనీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలి

## -కౌన్సిలర్ :జిలకర మహేష్



**తెలంగాణ కేసరి రామకృష్ణాపూర్ జనవరి 6** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని 05వ వార్డు అమరవాది గ్రామంలోని వాగు వద్ద మినీ ట్యాంక్ బండ్.మెట్లు నిర్మించి బతుకమ్మ ఘాటు ఏర్పాటు చేయాలనీ సోమవారం వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్ మున్సిపల్ కమినర్ గద్దె రాజు , చైర్మన్ జంగంకళలకు వినతి పత్రం అందజేశారు.


# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**తెలంగాణ కేసరి తొగుట జనవరి 06** తొగుట మండలంలోని గుడికందుల గ్రామంలో 25 లక్షల సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . అలాగే రాంపూర్ గ్రామం లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలలో అకస్మాత్తుగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి విద్యార్థులు నీటి సమస్య మరియు ప్రహరీగోడ,డ్రైనేజీ పలు సమస్యలు తెలపగా వెంటనే సానుకూలంగా స్పందించి రేపటి లోగా నీటి సమస్యను పరిష్కరిస్తాను అని, ఇన్చార్జి మంత్రి వర్యులు శ్రీ కొండ సురేఖ దృష్టికి తీసికెళ్ళి తొందరలోనే మిగతా సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు...

# పెద్ద అంబర్పేట మున్సిపాలిటీలో సిసి రోడ్డు పనులు వేగంగా కొనసాగుతున్నాయి



**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 6** పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ ఐదవ వార్డులో సోమవారం రోజున సిసి రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. %ూ%. మల్లేష్ ఇంటి నుండి పోలేపల్లి రాములు ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణం పనులు మున్సిపాలిటీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో వేగంగా కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా బొౖ. అనురాధ సురేష్ మాట్లాడుతూ, ప్రజలకు మంచి రవాణా సదుపాయం కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. ఈ రోడ్ పనులు పూర్తి కాగానే ఇక్కడి ప్రజలకు నాణ్యమైన సదుపాయం లభిస్తుంది. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, అని అన్నారు. స్థానికులు రోడ్డు పనులపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజాప్రతినిధుల కృషిని ప్రశంసించారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి కావడం వల్ల ప్రయాణదారులకు అనేక రకాల సౌకర్యాలు లభించనున్నాయి.

# వివిధ కేసులలో పట్టుకున్న నిషిద్ధ వస్తువుల కాల్చివేత



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 06:** వివిధ కేసులలో (సుమారు 40 ) పట్టుబడ్డ గంజాయి,అల్ప్రా జోలం నిషిద్ధ వస్తువులను సోమవారం డిపిఈవో కె.మల్లారెడ్డి ఆధ్వర్యంలో జక్రాన్ పల్లి మండల కేంద్రం సమీపంలోని శ్రీ మెడికేర్ నందు ఎండు గంజాయి 548.15 కిలోలు, ఆల్ప్రా జోలం 3.353 కిలోలు మొత్తం విలువ 58 లక్షల 15 వెయిల వరకు ఉంటుందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలియజేశారు.

# సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి

## – అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి

తెలంగాణ కేసరి,యాదాద్రి భువనగిరి,జనవరి 06



ఆదాని గ్రూప్ అంబూజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేసినట్లు ప్రకటించాలని రామన్నపేట మండల అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టరేట్ ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కొ-కన్వీనర్ ఎండీ రెహాన్, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, టిడిపి మండల నాయకుడు ఫజల్ బేగ్ మాట్లాడుతూ... ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ప్రజాభిప్రాయ సేకరణ పెడితే ఏకపక్షంగా ప్రజలంతా వ్యతిరేకించి రెండు నెలలు గడిచినా ఇప్పటికి ఎలాంటి వైఖరి ప్రభుత్వ అధికారుల నుండి రాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ఎలాంటి అనుమతి లేకున్నా భారీ యంత్రాలతో పనులు ప్రారంభించేందుకు సిమెంట్ కంపెనీ యాజమాన్యం ప్రయత్నిస్తున్నదని,అడ్డుకున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు.పరిశ్రమను గుట్టుచప్పుడుగా పెట్టాలని ప్రయత్నం చేస్తే మరో లగచర్ల లాగా మహా ప్రజా పోరాటం తప్పదన్నారు.వెంటనే పరిశ్రమ రద్దును పబ్లిక్ డొమైన్ లో పెట్టి బహిర్గతపరచాలన్నారు.కొమ్మాయిగూడెం వెళ్లే దారిలో ప్రతిపాదించిన నూతన కోర్టును కూడా మార్చేందుకు ప్రయత్నం జరుగుతుందని,దాని మూలంగా ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని,గతంలో రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమిలోనే కోర్టు నిర్మాణం జరగాలని అన్నారు.అఖిలపక్ష నాయకులు ఇచ్చిన వినతి పత్రానికి జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ పరిశ్రమపై కాలుష్య నియంత్రణ మండలి నుండి నివేదిక రాగానే బహిర్గత పరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,కాంగ్రెస్,బిజెపి, సిపిఐ, టిడిపి మండల నాయకులు బండారు రమేష్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటిని అన్ని గ్రామాలకు సరఫరా చేయాలి

## – బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



తెలంగాణ కేసరి,యాదాద్రి భువనగిరి,జనవరి 06

రామన్నపేట మండలంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాపోలు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నాడు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలం సమీపిస్తుండడంతో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా,అసంపూర్తిగా ఉన్న పైపులైన్లను పూర్తి చేసి మండలంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు.ఆయనతో పాటు బిజెపి మండలాధ్యక్షులు పల్లపు దుర్గయ్య ఉన్నారు.

# కోటార్మూర్ చెరువును పరిశీలించిన అధికారులు




తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 6:

ఆర్మూర్ పట్టణంలోని కొటార్మూర్ ఎర్రకుంట పెద్ద చెరువును నీటిపారుదల శాఖ డిఈ కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ రాజు సోమవారం పరిశీలించారు. ఈ చెరువులో మురికి కాల్వల కలుషిత నీరు కలుస్తున్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ గ్రామాభివృద్ధి కమిటీ విన్నపం మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి స్పందించి అధికారులతో మాట్లాడారు. చెరువులో మురికి నీరు కల్వకుండ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అధికారులు పెద్ద చెరువును పరిశీలించి కలుషిత నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డిష్ గంగాధర్, కోశాధికారి మామిడి ఏలియా, కార్యదర్శి నాగుల శ్రీధర్ గౌడ్, సభ్యులు కొప్పెల అచ్యుత్ రెడ్డి, గైని చిన్న గంగాధర్, నక్క నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్ లో అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## మా భూమిలో అక్రమ ఇంటి నిర్మాణం చేయడం సరికాదు



తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 06:

బఫర్ జోన్ లో అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మా భూమి మాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ను గుర్తుల సత్యగంగు కోరుతున్నమన్నారు. సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్, డిపిఓ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో 44, 46 సర్వే నంబర్లలో 6 గుంటల భూమి కలదని ఆ పక్కనే బుర్కుంట చెరువు దగ్గర బఫర్ జోన్ లో 40 బి/1, 40బి/2, 40బి/2/2, 41 గల సర్వే నెంబర్ వ్యవసాయ భూమి బుర్కుంట చెరువు దగ్గర బఫర్ జోన్ లో వ్యవసాయ భూమిని నాలాగ మార్చి ఒపెన్ ప్లాట్లు పెట్టి అమ్ముతున్నారన్నారు. ఈ సర్వే నెంబర్ ప్రక్కన మా 44 సర్వే నెంబర్ భూమిలో అక్రమంగా ప్రవేశించి కొంత భాగములో నిర్మాణము చేపట్టారన్నారు. మా మామ గుర్తుల రాజారాం పేరుపై పహాణి కలదని, కొత్త పట్టా పాస్ బుక్ లో ఇంక నమోదు కాలేదని వెంటనే నమోదు చేసి, మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతున్నామన్నారు. మా భూమిలో నిర్మాణం చేస్తున్న వారి కి పర్మిషన్ ఇవ్వవద్దని పంచాయతీ సెక్రటరికి దరఖాస్తు పెట్టుకున్నామని, అయినప్పటికీ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. పంచాయతీ సెక్రెటరిని అడుగగా మేము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని చెబుతున్నారని, పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకొని మా భూమి మాకు ఇప్పించాలని కోరారు.

# రైతు భరోసాను వానాకాలం పంటతో కలిపి రూ.15,000/-లు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

## – తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

తెలంగాణ కేసరి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్ రూ.12,000/-లు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించిన సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ,రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం,అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బందును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7,500/-లు ఇవ్వక పోవడంతో ఇస్తారో లేదో అని రైతాంగంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు.రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని గుర్తు చేశారు.వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15,000/-లు కాదని రూ.12,000/-లు ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15,000/-లు అందించాలన్నారు.వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాల్లో జమ చేయాలన్నారు.ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు వంగపల్లి సాయిలు,కొల్లూరు శ్రీహరి, నాయకులు గాజుల శ్రీనివాస్,చీరాల ఉపేందర్, మొగిలి పాక నరసింహ,పేరబోయిన పద్మనాభం, బండి నరసింహా,వడ్డెబోయిన యాదయ్య,బొట్ల ఐలయ్య,పుల్లె మల్లయ్య, బొట్ల మంగపతి పల్లపు ఈదులు,బొట్ల కృష్ణ,మల్లయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బేంచిలను బహుకరించిన జంబుల బిచ్చారెడ్డి

తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 6




నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం నర్సాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జంబుల బిచ్చారెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కు సోమవారం బేంచిలను వితరణ చేశారు. గ్రామంలోని పాఠశాలలకు ఒక లక్ష పది వేల రూపాయల విలువ చేసే బేంచీలను బహుకరించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కు 15 ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కు 10 మొత్తం 25 బేంచిలను బిచ్చారెడ్డి బహుకరించారు. గ్రామంలో ప్రజా సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను ఆయనను ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# తులసి పట్వారికి సన్మానం



తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 6:

ఆర్మూర్ పట్టణంలో సామాజిక సేవారంగంలో జాతీయస్థాయి అవార్డును అందుకున్న పట్వారి తులసి కుమార్ ను పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంబల్ల శ్రీనివాస్ పూలమాలలు, శాలువాతో సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘానికి చెందిన తులసి పట్వారి సామాజిక స్పృహతో సేవ చేయడం గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే రోజుల్లో సైతం సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. 15 సంవత్సరాలుగా వ్యక్తిగత ఖర్చుతో సేవలు అందించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజులలో తులసి పట్వారికి మరిన్ని పురస్కారాలు రావాలని ఆకాంక్షించారు. సంఘం తరఫున తమ సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు జిందం నరహరి, ఎల్ఐసి భాస్కర్, యగ్నేష్, పట్వారి గోపికృష్ణ, బాల సరస్వతి పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సు, కరపత్రం ఆవిష్కరణ

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్

ఉప్పల్, జనవరి 6 తెలంగాణ కేసరి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రజక వృత్తిదారుల సంఘం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ సర్కిల్ లో జనవరి 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రజకులకు ఉపాధి కల్పన, ప్రభుత్వ హామీల అమలు కోసం, జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అమలు చేయాలని రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో జీ.వో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు అనేకచోట్ల వృత్తిదారులని పాత బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ, బెదిరిస్తున్నారని సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించి ఉచిత విధి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజకుల సమస్యలపై సదస్సులో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని అందుకు వృత్తిదారులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లను ఏబిసిడి వర్గీకరణ చేసి, జరగబోయే స్థానిక ఎన్నికల్లో, అత్యంత వెనుకబడిన వృత్తి కులాలకు అవకాశాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్లను ఏ ,బి ,సి ,డి వర్గీకరణ చేయాలని, అదేవిధంగా రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సందర్భంగా డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షురాలు సౌదారం సుభద్ర,జిల్లాప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్,కోశాధికారి సట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ నాయకులు, ఉమా,ఏ సదానందం,ఎన్ రమేష్, ఏ లింగం,ఎస్ బిక్షపతి, పరకాల సారాయ్య, ఆర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# మునగాల సుశీలమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి జనవరి 6

సంస్థాన్ నారాయణపురం మండలం మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి నానమ్మ మునగాల సుశీలమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, బిక్షపతి నాయక్, దోనూరు జైపాల్ రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, శ్రీరామ్ నాయక్, నల్లబోతు సురేష్ యాదవ్, విజయ్ కుమార్, బద్దుల యాదగిరి, పత్రిక విలేఖరి సింగం కృష్ణ, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

# బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు పేల్చిన మందు పాతర





హైదరాబాద్ - తెలంగాణ కేసరి ప్రతినిధి

ఛత్తీస్‌గఢ్‌లో మందుపాతర పేలి 9 మంది జవాన్లు మృతి చెందారు. వారిలో ఎనిమిది మంది జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. బీజాపూర్ జిల్లా కుట్రూ అడవి ప్రాంతంలో ఈ మందుపాతర పేలింది. జవాన్లు వెళ్తున్న వ్యానును మావోయిస్టులు పేల్చేశారు. దంతెవాడ, నారాయణ పూర్, బీజాపూర్‌లో జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన తర్వాత జవాన్లు వెళ్తున్న సమ యంలో మావోయిస్టులు ఐఈడీని పేల్చారని బస్తర్ ఐడీ మీడియాకు తెలిపారు.కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో శనివారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. అలాగే, మావోల కాల్పుల్లో ఓ కానిస్టేబుల్ మృతి చెందారు. అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ఘటన మరవకముందే మావోయిస్టులు మందుపాతర పెట్టి తొమ్మిది మంది ప్రాణాలు తీశారు.

# గ్రంధాలయాల బలోపేతానికి కృషి

- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణి
- భైంసా పట్టణంలో అలఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

తెలంగాణ కేసరి ప్రతినిధి - ఆదిలాబాద్





పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ స్టడీ మెటిరియల్ ను ఉచిత పంపిణీ చేస్తున్నామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు... సోమవారం భైంసా పట్టణంలో నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని.. గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు..తన రెండు నెలల పర్యటనలో అలా గ్రంథాలయాలకు వెళ్లడం జరిగిందని.. చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ఇబ్బందులు పడుతున్నారని.. కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రాలకు వచ్చి చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనము లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... తన సొంత నిధులతో చాలాచోట్ల భోజన ఏర్పాట్లతో పాటు , చేర్ ప్యాడ్స్, వాటర్ కూలర్స్ , సింటెక్ ట్యాంకులు, కొన్నిచోట్ల అదనపు తరగతి గదులకు రేకులు వేయించానని గుర్తు చేశారు.. నిరుద్యోగ నిర్మూలనకు పాటుపడతాననిప్రతి ఒక్క పట్టభద్రుడు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు... కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని.. రాను న్న రోజుల్లో అన్ని లైబ్రరీలో ప్రభుత్వం తరఫున ఉచిత మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు..

# ఎల్ఐసి ఏజెంట్ల సంపూర్ణ మద్దతు

- అన్ని వర్గాల వారికి చేదోడు వాదోడుగా ఉంటా
- నిర్మల్ జిల్లాలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

తెలంగాణ కేసరి ప్రతినిధి - నిజామాబాద్





నిర్మల్ : ఉద్యోగ, నిరుద్యోగ సమస్యల పై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనకు జీవిత భీమా సంస్థ ఎజెంట్లు సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు..సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది..కార్యక్రమానికి విచ్చేసిన నరేందర్ రెడ్డికి ఉద్యోగులు బ్యాండ్ మేళం తో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయనసంవత్సరాలనుండి మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా ఉంటూ నిరుద్యోగ సమస్య ను నిర్మలించేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు.. పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.. ఉమ్మడి నాలుగు జిల్లాల చాలా చోట్ల గ్రంధాలయాల్లో మౌళిక సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు.. ఉద్యోగులు సంఘం అధ్యక్షులు గాండ్ల నారాయణ మాట్లాడుతూ. గత 34 సంవత్సరాలనుండి ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పడమే కాకుండా..చాలా మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందజేస్తూ ప్రత్యేక్షంగా, పరోక్షంగా 5000 మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశలు కల్పిస్తున్న నరేందర్ రెడ్డి పార్టీలకతంగా స్వచ్ఛందంగా మద్దతిస్తామని వెల్లడించారు.. ఎల్ఐసి రంగంలో ఉద్యోగం చేసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు తెలపడం సంతోషంగా ఉందని అన్నారు..ఈ కార్యక్రమం లో గాండ్ల నారాయణ,నాగుల శ్రీనివాస్,గంగాధర్,వినోద్ కుమార్ ,రమేష్,జీవన్,భాస్కర్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు..-డీసీసీ అధ్యక్షుడిని కలసిన నరేందర్ రెడ్డి నిర్మల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ కుచాడి శ్రీహరిరావు గారిని సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి పూల బోకె ను అందజేసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అవగాహన

హుజురాబాద్, తెలంగాణ కేసరి: జనవరి 06



రహదారి భద్రతా నియమాలు పాటించాలని వాటి ద్వారా ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని వాహనదారులకు వినూత్నంగా పోలీసులు, విద్యార్థులు గులాబీ పూలు ఇచ్చి వినూత్నంగా నియమాలపై అవగాహన కల్పించారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్, కేరళ హైస్కూల్ విద్యార్థులు వినూత్న అవగాహనకు నడుం కట్టారు. ఈ సందర్భంగా వారు రోడ్డుపై వెళ్తున్న వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు ధరించాలని సూచిస్తూ గులాబీ పువ్వులు ఇచ్చారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్, సీట్ బెల్టు మనల్ని రక్షిస్తాయని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ ను వివరించడం హర్షనీయమని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ నిబంధనల ప్రకారంగా వాహనాలను నడపాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్తగా నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని సూచించారు. వాహనాల వెంట ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, మద్యం సేవించడం, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ యాజమాన్యం పి. సతీష్, సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, పలువురు విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

# యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ ...

యోగా నిత్యజీవితంలో ఓ భాగం కావాలి...

యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర....

తెలంగాణ కేసరి ప్రతినిధి - కరీంనగర్



యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని , ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా సంఘచాలక్ రమణాచారి , మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.

# టోవినో థామస్ తన బ్లాక్‌బస్టర్ పరంపరను కొనసాగిస్తున్నందున ‘ఐడెంటిటీ’ కేవలం 4 రోజుల్లో 23.20 కోట్లు వసూలు..





హైదరాబాద్ - తెలంగాణ కేసరి ప్రతినిధి

కేవలం నాలుగు రోజుల్లనే ప్రపంచ వ్యాప్తంగా ?23.20 కోట్ల కలెక్షన్లు రాబట్టిన “ఐడెంటిటీ” చిత్రం మలయాళ చిత్ర పరిశ్రమలో కొత్త అంచనాలను నెలకొల్పింది.

2024 సంవత్సరం మలయాళ సినిమాకి ఒక మైలురాయిగా నిలిచింది, అనేక సినిమాలు బాక్సాఫీస్ వద్ద ?50 కోట్లు మరియు ?100 కోట్ల మార్కులను దాటాయి. మంజుమ్మల్ బాయ్స్, ఏఆర్ఎం, ఆవేశం, కిష్కింధ కాండమ్, గురువాయూర్ అంబలనాడాయిల్, వాజా, ఆడు జీవితం, అన్వేషిప్పిన్ కండెతుమ్, ఓస్లర్, భ్రమయుగం, వజ్హంగళ్ శేషం, ప్రేమలు మరియు అనేక ఇతర సినిమాలు బాక్సాఫీస్ వద్ద గణనీయమైన ప్రభావం చూపాయి. “మార్కో” విడుదలతో బాక్సాఫీస్ హంగామా తారాస్థాయికి చేరుకుంది. మంజుమ్మెల్ బాయ్స్, ఏఆర్ఎం, ఆవేశం మరియు ప్రేమలు వంటి సినిమాలు ఇతర రాష్ట్రాలలో మలయాళ సినిమాకి కొత్త మార్గాలను తెరిచాయి, “మార్కో” అద్భుతమైన విజయాన్ని అందించడానికి మార్గం సుగమం చేశాయి. 2025 ఎలా ఉంటుందో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, “ఐడెంటిటీ” థియేటర్లలోకి వచ్చింది మరియు కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ?23.20 కోట్ల భారీ వసూళ్లను అందించింది. ఈ చిత్రం దాని తమిళ వెర్షన్‌లో కూడా హిట్ స్టేటస్‌ను సాధించింది, 2025 బాక్స్ ఆఫీస్ లైనప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. “ఐడెంటిటీ” అనేది రాబోయే సంవత్సరానికి థియేటర్లు సిద్ధంగా ఉన్నాయని స్పష్టమైన సూచికగా పనిచేస్తుంది. ఈ వరుస బాక్సాఫీస్ విజయాలు ఎక్కువ మంది ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అదనంగా, మల్టీప్లెక్స్ ప్రేక్షకులు, సినిమా టిక్కెట్ల కంటే తరచుగా స్నాక్స్ మరియు రిఫ్రెష్‌మెంట్ల కోసం ఎక్కువ ఖర్చు చేస్తారు, ఒక సినిమా విజయం వినోద పరిశ్రమ యొక్క ఆర్థిక వృద్ధికి ఎలా దోహదపడుతుందో ప్రదర్శిస్తారు. అఖిల్ పాల్ మరియు అనాస్ ఖాన్ ఈ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహించారు, రాజు మల్లియత్ మరియు డా. సి.జె రాయ్ నిర్మించారు మరియు డ్రీమ్ బిగ్ ఫిల్మ్స్ ద్వారా గోకులం మూవీస్ పంపిణీ చేసారు. “ఐడెంటిటీ” విజయం ఆశాజనకంగా కొనసాగుతుంది కాబట్టి, రాబోయే విడుదలలు బాక్సాఫీస్ వద్ద ఈ జోరును కొనసాగించగలయో లేదో చూడాలి.

# భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఎన్నిక....



తెలంగాణ కేసరి ప్రతినిధి - కరీంనగర్

భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) అనుబంధ భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా సమావేశం సోమవారం రోజున కరీంనగర్ లోని స్థానిక జిల్లా పోస్టు ఆఫీసు ఆవరణలో జరిగింది. బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బిపిఈఫ్ సర్కిల్ కార్యదర్శి లక్ష్మి నారాయణ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, జిల్లా అడ్ హాక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా నాగుల ఆంజనేయులు ,సభ్యులు గా ఎస్ అనిల్ కుమార్, జె.సాయి కృష్ణ, ఎం కమలాకర్, బి ప్రదీప్, పి రమేష్ లను ఎన్నుకున్నారు. అలాగే పోస్టు మ్యాన్ విభాగం పి 4 కన్వీనర్ గా మిట్టపల్లి సదయ్య సభ్యులు గా ఒ. విష్ణువర్ధన్, సురేష్, బి మహేందర్, వంశి కృష్ణ లను ఎన్నుకున్నారు. అనంతరం క్యాలెండర్ ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలోబీఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ కార్యకర్తలు తిరుపతి రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

TELANGANA KESARI: Printer, Publisher and Owned by KESARI VENKATESHWAR RAO, Published from: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: KESARI VENKATESHWAR RAO,RNI NO: APTEL/2009/29307 Call: 7989127901. telanganakesari1997@gmail.com

తెలంగాణ కేసరి
మంగళవారం 7 జనవరి 2025

# 15 వేలు ఇస్తమని రైతులను మోసం చేశారు !

**కాంగ్రెస్ అంటేనే మోసాలకు, నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్...**
**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు....**

**కరీంనగర్ తెలంగాణ కేసరి జనవరి 06**

రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఆశలు పెట్టి ఏడాది కిందట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేడు రూ .12 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసానికి, నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సభల్లో ప్రతి చోట రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఇప్పుడైతే 10 వేలు, మాకు ఓటేస్తే 15వేలు ఇస్తం" అని ఊరించిండని, కాంగ్రెస్ మేనిఫెస్టో , ఆరు గ్యారంటీల్లో ఈ పథకం వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. రైతాంగాన్ని అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని, ఇప్పుడు మాటలు మారుస్తూ రైతులను దారుణంగా వంచిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆశలను కాంగ్రెస్ అడియాసలు చేసిందని, రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ.6 వేలకు కుదించారని విమర్శించారు. వాన కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని.. బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్గానే మిగిలిపోయిందన్నారు. పంటల బీమా పత్తా లేకుండా పోయిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# డిండి ఎత్తిపోతలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి పై హర్షనీయం

**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి జనవరి 6:**

డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఎదుల రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిగారి కృషి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తో మునుగోడు నియోజకవర్గం లో తాగు సాగునీటి సమస్యలు పరిష్కారమవుతారని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణఆశాభావం వ్యక్తం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూగత ఆరు మాసాల క్రితం డిండి లో ఏర్పాటు చేసిన నీటిపారుదల సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి వల్లనే ఈ ప్రాజెక్టును అంకురార్పణ దాల్చిందని డిండి ఎత్తిపోతల పథకానికి 1788 కోట్లతో ఎదుళ్ల రిజర్వాయర్ నుండి నీటిని తరలించే అలైన్మెంట్ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించటం చారిత్రాత్మకమైన నిర్ణయమని, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృషి ఫలితం, ఐబి అధికారుల సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తయి ప్రజల, రైతంగా చిరకాల కోరికలు నెరవేరుతాయని వారు తెలిపారు. జిల్లాలోని ఈ ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత మునుగోడు నియోజకవర్గం ప్రజలకు మేలు జరుగుతుందని సాగు తాగునీటి వసతులు ఏర్పడతాయని తెలిపారు.నిర్ణీత కాల వ్యవధిలో డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ప్రజలకు, రైతంగానికి అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రత్తుపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్, కురిమీద గోపాల్,జక్కల శ్రీశైలం,జక్కల యాదయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్, మందుగుల దానయ్య, సురకంటి జనార్దన్ రెడ్డి, రాసమల గాలయ్య, చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేటిఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం



**రేవంత్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుంది**
**రాష్ట్ర ప్రభుత్వ వాటా ముప్పైకోట్లు ఇవ్వడం వల్లనే**
**ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు నడుస్తున్నాయి**
**మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుట కొరకు**
**కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకున్నాడు**
**గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లనే కేబుల్**
**బ్రిడ్జి మీద డైనమిక్ లైట్లు వెలగడం లేదు**
**రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు**
**రైతు భరోసా పై భరోసా లేదట**
**సుడా ద్వారా అభివృద్ధి పనులు**
**విస్తృతంగా చేపడుతున్నాం**
**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ తెలంగాణ కేసరి జనవరి 06**

కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఇక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఊరుకోరని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పది సంవత్సరాలయినా చేయనోల్లు ఒకేసారి ఇరవైఒక్క వేల కోట్లు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం అయిదు వందలు బోనస్ ఇచ్చి రెండు పంటలకు కలిపి ఒకేసారి రైతు భరోసా ఇస్తుంటే ఓర్వలేక మాట్లాడుతున్న కెటిఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి గంగాధర మండలం వచ్చి నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఇతనికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసులో ఏవన్ ముద్దాయి గా ఉండి విచారణకు సహకరించకుండా పారిపోయాడని చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని అన్నారు. రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదనడం సిగ్గు చేటని ప్రజలకు బండి సంజయ్ కుమార్ పై ఎటువంటి భరోసా లేకుండా అయ్యిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు కొనసాగుతున్నాయిలిమల్టీపర్పస్ పార్క్ పనులు గాని స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు గాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు గాని రాష్ట్ర ప్రభుత్వ వాటా కేంద్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన పనులు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఇవన్నీ జరుగుతున్నట్టు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుటకు రెండు వందల ముప్పై నాలుగు కోట్లు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరిందిలిగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొట్టుక పోయిన మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంల నష్టపరిహారం కాంట్రాక్టర్ చెల్లించే విధంగా నివేదిక ప్రభుత్వానికి వెళ్లిందని త్వరలో కాంట్రాక్టర్ నుండి రికవరీ జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు.వేలం వేసి వదిలేసిన అంగారక టౌన్ షిప్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నాం,సుడా నిధులతో అభివృద్ధి చేపడుతున్నాం అని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో శ్రవణ్ నాయక్ కార్పొరేటర్ భూమాగౌడ్ నాయకులు ఆర్ష మల్లేశం, కాషెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్,గంట శ్రీనివాస్,ఆకుల నర్సయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్, జక్కుల మల్లేశం,కొట్టె ప్రభాకర్,వాడే వెంకట్ రెడ్డి, మేరాజ్, అశ్రఫ్,శేహెన్షా,పెద్దిగారి తిరుపతి, సుదర్శన్,ఎల్లారెడ్డి,హనీఫ్, మహమ్మద్ భారీ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంకు సాగు నీరు అందినప్పుడే ఫ్లోరోసిస్ నుండి విముక్తి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్**

**తెలంగాణ కేసరి మునుగోడు మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి జనవరి 6:**

మునుగోడు నియోజకవర్గ ప్రజలకు వ్యవసాయని కి సాగు నీరు అందినప్పుడే ఈ ప్రాంతం పూర్తి గా ఫ్లోరోసిస్ నుండి విముక్తి లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం మమ్మదాబాద్ లో ఐలయ్య యాదవ్ మాట్లాడతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృష్ణ తో డిండి ప్రాజెక్టు కు ఏదుల్లా ప్రాజెక్టు నుండి నీటి తరలించేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నిర్ణయం తీసువడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డిండి ఏత్తిపోతల ప్రాజెక్టు లో భాగంగా నిర్మాణం చేసే చర్లగూడెం.కిష్టరాయిన్ పల్లి ప్రాజెక్టు లకు గత కెసిఆర్ ప్రభుత్వం 9 సంవత్సరలలో నీళ్లు ఏక్కడ నుండి తేవాలో కూడా నిర్ణంచలేదని విమర్శించారు. మన ప్రాంత ప్రాజెక్టు ల పై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ల పై సమీక్షా చేసి వెంటనే 1788.89 కోట్లు మంజూరు చేయడం తో మునుగోడు నియోజకవర్గం ప్రజల సాగు నీటి కోరిక తీరానుందని చెప్పారు. డిండి ఏత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మించే చర్లగూడెం. కిష్టారాయినపల్లి ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి తోనే ఫ్లోరిన్ మహమ్మారి అంతం అవుతుందని. ఈ ప్రాంత శాశ్యసామలం అవుతుందని అన్నారు. ప్రజలు ఆకాంక్ష అనుగుణంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పనిచేస్తున్న రాని చెప్పారు. ఈ సమావేశం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి కరెంటోతూ బిక్షపతి నాయక్, నాయకులు ముత్యాల విజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్, శ్రీరామ్ నాయక్. రామసింగ్, గోపి. దంటిక ముత్యాలు, నెట్టు శ్రీకాంత్., మాధవ్ దితరులు పాల్గొన్నారు.



# కేపి.హెచ్.బి కాలనీలో ముగ్గుల పోటీలు.

**ఈనెల 8వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాట్లు**
**కల్చరర్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ .**

**తెలంగాణ కేసరి జనవరి 06**

కూకట్ పల్లి నియోజకవర్గంలో సంస్కృతి సాంప్రదాయ వట్టిపడేలా కేపి.హెచ్ బి నాల్గోవ ఫేజ్ లోని కమ్యూనిటీ హాల్లో కేపి.హెచ్.బి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన ముగ్గుల పోటీను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేర్ సతీష్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న సదుద్దేశంతోనే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం 8వ తేదీన ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పోటీలు జరగనున్నాయని 18 సంవత్సరాల పైబడిన మహిళలందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చు అని సూచించారు. ముగ్గు వేయాలనుకుంటున్న వారు అందుకు అవసరమైన ముగ్గులు, రంగులు, గొబ్బెమ్మలు ఇతర సామాగ్రి వారు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను సైతం అందజేస్తామన్నారు మొదటి బహుమతిగా ఐదువేల రూపాయలు రెండవ బహుమతిగా 4వేల రూపాయలు, మూడో బహుమతిగా 3000 రూపాయలు, నాలుగవ బహుమతిగా 2000 రూపాయలు, ఐదవ బహుమతిగా వేయి రూపాయల చొప్పున నగదును ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహకంగా బహుమతులు అందజేస్తామని కల్చరల్ వెల్ఫేర్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సతీష్ రెడ్డి, అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్ వెల్లడించారు.



# పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి

**అన్ని హాస్టళ్లను తనిఖీ చేయండి**
**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**
**ఎంపీడీవోలు తహసీల్దార్లు ప్రజావాణికి తప్పనిసరిగా రావాలి**
**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ తెలంగాణ కేసరి జనవరి 06**

కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి అనంతరం వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులు, ధరణి, భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....జిల్లాలోని అన్ని హాస్టళ్లను తనిఖీ చేసి సౌకర్యాలు పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలకు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని సూచించారు. త్వరలో మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు.
జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ఈ నెల 30 వ తేదీలోగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.బాధ్యతగా విధులు నిర్వర్తించాలని.. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి లో సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. తమ పరిధిలోని భూ సేకరణకు సంబంధించిన కేసులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరాలు అందించాలన్నారు.
అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.....లబ్ధిదారుల గుర్తింపునకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయడంపై అధికారులను అభినందించారు. ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే పూర్తి చేయాలన్నారు.యాప్ లో వివరాలను తప్పుగా నమోదు చేసినట్లు తేలితే సర్వే చేసిన వారిపైచర్యలుతీసుకుంటామన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారులుక్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అంచనా వ్యయం, పెండింగ్ బిల్లుల వివరాల వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్నఈజీఎస్, ఆర్అండ్ బీ, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సూరమాంబ సహిత కంఠమహేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్

**తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గ ప్రతినిధి జనవరి 6**

. వైరా మున్సిపాలిటీ పరిధిలో గల సంత బజార్ నందు కొలువై ఉన్న శ్రీ సూరమాంబ సహిత కంఠమహేశ్వర స్వామి దేవాలయమును తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్. నాయుడు సత్యనారాయణ గౌడ్ సందర్శించారు గౌడ కుటుంబ పెద్దలు మరియు యువకులు. మహిళలు ఘన స్వాగతం పలికారు నాయుడు సత్యనారాయణ గౌడ్ కు తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం ఎంతో సంతోషంగా ఉంది అని గౌడ కుటుంబ పెద్దలు పేర్కొన్నారు . తదుపరి సత్యనారాయణ దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. నాయుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ. మన వైరా పట్టణంలో సూరమాంబ సహిత కంఠమహేశ్వర స్వామి దేవస్థానం నిర్మించడం చాలా ఆనందంగా ఉందని గుడి నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తయ్యే వరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.... ఇట్టి కార్యక్రమంలో గౌడ కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేశారు.. ఇట్టి కార్యక్రమంలో మాచర్ల ఆదినారాయణ చీపు వెంకటేశ్వరరావు తాళ్లపల్లి కృష్ణ బాల బోయిన నరసింహారావు కారుకొండ నరేష్ ఉయ్యూరు నాగేశ్వరరావు మోటపోతుల భద్రాచలం పరసా వెంకటేశ్వర్లు హరి మిద్దె శ్రీ నివాసరావు గండు రామకృష్ణ పరస రవి ఇజ్జ గాని సత్యం జుజ్జూరు మధు సురవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మాల మహానాడు నాయకుల అరెస్టు

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: జనవరి 06**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో హుజురాబాద్ పట్టణ స్థానిక మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం తెల్లవారుజామున మాల మహానాడు నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిండు పార్లమెంటులో అంబేద్కర్ ను అవహేళన చేసే విధంగా మాట్లాడడం అప్రజాస్వామికమన్నారు. అమిత్ షా తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ పదవి నుండి ఆయనను భర్తరఫ్ చేయాలన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, రాష్ట్ర నాయకులు పసుల స్వామి, జిల్లా నాయకులు తొగరు స్వామి, మండల నాయకులు తొగరు సంపత్, డివిజన్ నాయకులు నీరటి రమేష్ తదితరులు ఉన్నారు.



# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**ధర్పల్లి : జనవరి 6 ( తెలంగాణ కేసరి )**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించినప్పటికీ సర్వే ఇప్పటికీ పూర్తి కాలేదు. చాలా మంది సొంత ఊరిలో ఇంటిని నిర్మించుకోవాలని ప్రజా పాలనలో దరఖాస్తు సమర్పించినప్పటికీ కొందరు పిల్లల చదువుల కోసం వేరే ప్రాంతాలకు, మరికొందరు ఉద్యోగాల నిమిత్తం పట్టణాలకు వలస వెళ్లడంతో సర్వే పూర్తి చేయడానికి గ్రామ కార్యదర్శులు,సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సహాయం కోసం దరఖాస్తులు సమర్పించిన వారిలో చాలా మట్టుకు సొంత ఇల్లు ఉన్నవారు అదనపు గదులు నిర్మించుకోవడానికి, మరికొందరు పాత ఇంటిని తొలగించి కొత్తగా నిర్మించుకోవడానికి దరఖాస్తులు చేశారు.అద్దె ఇళ్లలో ఉన్నవారు స్థలము లేదని చెప్తున్నారు.ధర్పల్లి మండల కేంద్రంలో దాదాపు 2000 వరకు ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్స్ వచ్చాయని వాటిని గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటి వెళ్లి సర్వే పూర్తి చేస్తున్నామని, దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి ఇంటి లోకేషన్,ఫోటోతో పాటు వారి ఖాళీ స్థలాల ఫోటో తీయడానికి సమయం ఎక్కువ పడుతుందని, త్వరలో సర్వే పూర్తి చేస్తామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు కారోబార్ గంగాధర్ గౌడ్, సామేందర్,ప్రశాంత్, రాజేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: జనవరి 06**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా 2023 - 24 విద్యా సంవత్సరం ముగియకముందే 2025 - 26 విద్యా సంవత్సరం అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ పాఠశాల మీద చర్యలు తీసుకొని పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ కి సోమవారం బీసీ అజాది స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ ఫిర్యాదు చేశారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా హెూల్డింగ్స్, ఫ్లెక్స్ పెట్టిన బోర్డ్స్ వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, అభిషేక్, అజయ్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్ బస్టాండ్ నిర్మాణం పై.. నిర్లక్ష్యం?

**- కలగానే కమలాపూర్ బస్టాండ్?**
**- బస్టాండ్ నిర్మాణం పూర్తికాక ప్రయాణికులు ఇబ్బందులు,**
**- పట్టించుకోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,**
**- నిరూపయోగంగ నిర్మాణం అసంపూర్తి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్న ప్రయాణికులు,**



**తెలంగాణ కేసరి: కమలాపూర్ :జనవరి :6:**
ఎన్నో సంవత్సరాలుగా ప్రయాణికులు ఎదురుచూస్తున్న బస్టాండ్ నిర్మాణం పూర్తికాక, అసంపూర్తి నిర్మాణంతో కనిపిస్తుంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా బస్టాండ్ నిర్మాణం తయారయిందని ప్రయాణికులు అసహనం వ్యక్తం జేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగి కాంట్రాక్టర్ పనులు ప్రారంభించినప్పటికీ 60 శాతం పనులు పూర్తయినప్పటికీ బస్టాండ్ ఉపయోగం లోకి రాకపోవడంతో ప్రయాణికులు అనేక అవస్థలు ఎదుర్కొన్న పరిస్థితులు దాపురించింది. కమలాపూర్ బస్టాండ్ నుంచి హనుమకొండ, వరంగల్, పరకాల, భూపాల్ పల్లి, హుజురాబాద్, కరీంనగర్ వంటి పట్టణాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సుల కోసం బస్టాండ్ సమీపంలోని ప్రధాన రోడ్లపై నిలిచి ఉండడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు ఎండలోనే ఉండి వాహనాలు ఎక్కి వారి గమ్యస్థానాన్ని చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండ తీవ్రత తట్టుకోలేక వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ నిర్మాణం పూర్తయితే తప్ప ప్రయాణికులకు ఇబ్బందులు తప్పవని తెలుస్తుంది.

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బస్టాండ్ నిర్మాణం పై పట్టించుకోవాలి,**
హుజురాబాద్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బస్టాండ్ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్లక్ష్యం చేయవద్దని ప్రయాణికులు కోరుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో కమలాపూర్ బస్టాండ్ పూర్తి నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినా, ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడంతో ఇప్పట్లో నిర్మాణం జరిగేనా? అనే ప్రశ్న ప్రయాణికులలో తలెత్తుతుంది.

**- ప్రైవేట్ వాహనాలకు బస్టాండ్ అడ్డా,**
కమలాపూర్ బస్టాండ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రైవేట్ వాహనదారులు తమ వాహనాలను బస్టాండ్ వద్ద నిలుపుతున్నారు. మరి కొంతమంది మద్యం ప్రియులు రాత్రి వేళల్లో మద్యం సేవించేందుకు బస్టాండ్ అడ్డుగా మారింది. అంతేకాకుండా రాత్రి వేళల్లో బస్టాండ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు రాత్రి వేళల్లో భయాందోళనకు గురవుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ప్రత్యేక దృష్టి,**
ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వొడి తల ప్రణవ్ బస్టాండ్ నిర్మాణం పై దృష్టి సారించి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో మాట్లాడి బస్టాండ్ పూర్తి నిర్మాణపు పనులను సంబంధించిన కాంట్రాక్టర్ తో పూర్తి చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# చెరువు స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోరా?

**- ఎన్ ఓ సి తీసుకోకుండానే ప్లాట్లు పెట్టారా..**
**- కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలి..**



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 6:**
ఆర్మూర్ పట్టణం కొటార్మూర్ ఎర్రకుంట పెద్ద చెరువును ఆక్రమించి ప్లాట్లు పెట్టిన వ్యక్తులపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. ఈ చెరువు ఎల్ టి ఎఫ్ 47 ఎకరాలు ఉంది. వాస్తవానికి 47 ఎకరాల విస్తీర్ణంలో చెరువులో నీరు నిండి ఉండాలి. అయితే కొన్ని సంవత్సరాల నుంచి చెరువు వెనుక భాగం నుంచి మొర్రం వేస్తూ కొందరు స్థలాన్ని ఆక్రమించారు. చెరువు స్థలంలోనే ప్లాట్లు పెట్టి దర్జాగా విక్రయించారు. ప్రస్తుతం చెరువు మధ్యలో ఫ్రీ కాస్ట్ తో ప్రహరీ గోడ నిర్మించారు. వాస్తవానికి నీటిపారుదల శాఖ అధికారులతో ఎన్ఓసి పొందిన తర్వాతనే చెరువు వద్ద ప్లాట్లు పెట్టాల్సి ఉంటుంది. ఎన్ఓసీ ఉంటేనే చెరువు వద్ద ఇండ్ల నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఆక్రమణదారులు నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఎలాంటి ఎన్ఓసి లేకుండానే దర్జాగా ఆక్రమాలకు పాల్పడ్డట్టు తెలిసింది. ఒకవేళ ఎన్ఓసి పొంది ఉంటే చెరువు స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తులు సర్వే చేసే సమయంలో వచ్చేవారు. రెండు రోజులపాటు సర్వే చేసిన చెరువు స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులు అధికారుల వద్దకు రాలేదు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు రెండు, మూడు రోజులు చెరువు వద్ద ఉంటూ ప్లాట్లు వేసిన వ్యక్తుల గురించి ఆరా తీసినట్లు తెలిసింది. ఆక్రమణలకు పాల్పడ్డ వ్యక్తులు చెరువులోని స్థలం తమదేనని పేర్కొంటూ ముందుకు రాకపోవడం గమనార్హం. ఆక్రమణలకు పాల్పడ్డ వారి వద్ద సరైన ఆధారాలు ఉన్నట్లయితే అధికారుల వద్దకు వచ్చి పత్రాలను ఆధారాలతో సహా అందజేసేవారు. సర్వే పూర్తి అయిన ఇప్పటివరకు చెరువులో నిర్మించిన స్థలం తమదేనంటూ ఆక్రమణలకు పాల్పడిన వ్యక్తులు ముందుకు రావడంలేదు. కాబట్టి జిల్లా కలెక్టర్ చొరవ చూపి చెరువు స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లు పెట్టిన వ్యక్తులు, ప్రహరీ గోడ నిర్మించిన వారు ఎవరన్న విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు. చెరువు స్థలాన్ని ఆక్రమించిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ప్రజల నుండి వ్యక్తం అవుతుంది.

# మంచినీటి పైపులైను పనులు పూర్తికాగానే రోడ్డు పనులు ప్రారంభిస్తాం

**- నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**ఉప్పల్ జనవరి 6 తెలంగాణ కేసరి**
మంచినీటి పైపులైను పనులు పూర్తి కాగానే రోడ్డు పనులు ప్రారంభిస్తామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారం ఓల్డ్ విలేజ్ లో జరుగుతున్న నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు గవర్నమెంట్ స్కూల్ నుండి సుమారు 200 మీటర్లు మంచినీటి పైప్ లైన్లు లేకపోవడంతో రోడ్డు పనులను ఆపడం జరిగిందని తెలిపారు. ఈ సమస్య తెలిసిన వెంటనే కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ జలమండలి అధికారుల దృష్టికి తీసుకువచ్చి వేయవలసిన 200 మీటర్ల నాలుగు ఇంచుల పైప్ లైన్ వేయించే పనులను ప్రారంభించడం జరిగింది. ఈ పైప్ లైన్ పనులు పూర్తికాగానే రోడ్డు పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, భరత్ రామ్, చందర్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా ప్రజానీకంతో...నాకున్న అనుబంధం మరువలేనిది..!

**నా వెంటే ఉంటూ .. నా అభివృద్ధికి దోహదపడిన వైరాకు కృతజ్ఞతలు..**
**తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ..**
**వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో.. "నాయుడు'కి అభినందనలు. వెల్లువ..!**



**తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గ ప్రతినిధి జనవరి 6**
వైరా ప్రజానీకంతో.. నాకున్న స్నేహ సంబంధం..వెలకట్టలేనిదని.... నా వెంటే ఉంటూ.. ఇంత ఉన్నతికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ పేర్కొన్నారు వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో మిత్ర మండలి అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన నాయుడు సత్యనారాయణకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. నాయుడు సత్యనారాయణకు వైరాలో అభినందన సభ కార్యక్రమం సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నుండి డప్పు వాయిద్యాలతో కోలాటాల నడుమ పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు.. అంతేకాకుండా నాయుడు సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కు పెద్ద ఎత్తునస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయుడు,సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి . మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు.. వైరా అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద నుండి వైరా రింగ్ రోడ్ సెంటర్ వద్దకు వరకు అక్కడినుండి వైరా వాసవి కళ్యాణ మండపం వరకు డప్పు వాయిద్యాలు నడుమ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయుడు సత్యనారాయణ, రాందాస్ నాయక్, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ లు వైరా ప్రజానీకానికి అభివాదం చేశారు.. పార్టీలకతీతంగా వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో వనమా విశ్వేశ్వరరావు నిర్వహించిన ఈ ఆత్మీయ సభకు పలు పార్టీల నుండి ప్రముఖులు హాజరయ్యారు . ఇంతటి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేసిన వనమా విశ్వేశ్వరరావును పలువురు అభినందించారు. అనంతరం నాయుడు వరుణ్ కు వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా శాలువా తో సత్కరించారు .ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు వదినేపల్లి చక్రవర్తి కట్ట కృష్ణార్జున రావు, ముల్లపాటి సీతారాములు, బొంతు రాంబాబు,కొంటాలపల్లి వెంకట సుబ్బారావు నాయుడు సత్యనారాయణ కుమారుడు నాయుడు వరుణ్, పబ్బతి ప్రవీణ్,వనమా కళ్యాణ్ కృష్ణ, ఎంద్రపూడి శివశంకర్, వైరా మిట్టపల్లి కిరణ్ కుమార్, కొప్పురావూరి శబరినాథ్,, విజయ్ కుమార్, ధారా వెంకటకృష్ణ, గజ్జల కృష్ణమూర్తి బోనాల సాయి నిఖిల్, కటకం శివకృష్ణ, సముద్రాల మురళీకృష్ణ, కొణతాలపల్లివెంకట సుజిత్, మాలే ఉదయ్ తేజ, వనమా కార్తీక్, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్, అనుమోలు నాగేశ్వరరావు, రాకేష్, కొల్లా రాంబాబు, బోళ్ల గంగారం, చల్లా వెంకటరమణ, జల్లా అవినాష్, రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్




**కల్వకుర్తి తెలంగాణ కేసరి ప్రతినిధి జనవరి 6**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రయ్య ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, సుధాకర్, యాదయ్య, పరంజ్యోతి, లక్ష్మీనారాయణ, శేఖర్, పెంటయ్య, శంకరయ్య, జంగయ్య, రామస్వామి, కృష్ణయ్య, రమేష్, సుల్తాన్, శ్రీరాములు, దశరథ, సత్యం, భగవంతు, ప్రభాకర్, కిరణ్, శ్రీశైలం, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెపాటి మాధవరావుకి నివాళి



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 06:**
హక్కుల సాధన యోధుడు, ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు కి ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుట్టలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ గొర్రెపాటి మాధవరావు ప్రజల హక్కుల కోసం న్యాయ సామాజిక వ్యవస్థలో పోరాటం చేశారని, బలహీనుల హక్కులను అణచివేస్తున్నప్పుడు, రాజ్య హింస పెరుగుతున్నప్పుడు బాధితుల గొంతుకై నిలిచాడని, మాధవరావు మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటని, ఈనెల 11 న జరిగే గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ, మహిళా సంఘం నాయకులు అరుణ రేఖ, స్వప్న, లక్ష్మి, పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జనవరి 6**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. మంత్రి తో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ , ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ చే ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని అలాగే గ్రంథాలయ సంస్థ కి దాతలు ముందుకువచ్చి పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను, మెటీరియల్స్ అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు

## 21వ వార్డ్ లో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**తెలంగాణ కేసరి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 06:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బూడిదిగడ్డ బస్తి 21వ వార్డులో యూత్ కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎలుక.ఆకాష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే సిబ్బంది వాటిలోని ఇంటింటికి వెళ్లి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా ఆకాష్ మాట్లాడుతూ సర్వే చేస్తున్న సిబ్బందికి వార్డు ప్రజలందరూ సహకరించి తమ వివరాలు తెలియజేయాలని కోరారు. కార్యక్రమం మున్సిపల్ సిబ్బంది గణేష్, బస్తి వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# మొగుడంపల్లి క్రికెట్ టోర్నీ ముగింపు నేతలతో ఘనమైన వేడుకలు



**జహీరాబాద్,తెలంగాణ కేసరి,జనవరి 06:**
మొగుడంపల్లి మండల కేంద్రంలో గత రెండు వారాలుగా నిర్వహించిన క్రికెట్ ఛాంపియన్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఈ రోజు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్,జహీరాబాద్ ఇన్‌చార్జి మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గ్రామీణ స్థాయిలోనూ క్రీడా ప్రతిభ వెలుగుచూస్తుండటం శుభపరిణామమని,యువత క్రీడలతో పాటు రాజకీయాల్లోనూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మక్సుద్,హన్మంతరావు పటేల్,రామలింగారెడ్డి,జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు,బ్లాక్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్,ఎఎంసి డైరెక్టర్లు అశోక్,వంశీరాజ్, టోర్నమెంట్ నిర్వాహకులు,క్రీడాకారులు,స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి లో సంబరాలు!

**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 6.**
జయశంకర్ జిల్లాలోనిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో సంబరాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ %‌డ% కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి గారు హాజరైరాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూరైతు రుణమాఫీ, ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్, రైతు భరోసా చేయడం జరిగింది అన్నారు.
గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఆదాయ మార్గాలు కుంటుపడినా, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు భరోసా కల్పిస్తున్న అంశాలపై ప్రజలను, రైతులను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బానసంచం పేల్చి కేకులు కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరు మధు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్స్ దాట్ల శ్రీనివాస్ శిరుప అనిల్ కుమార్, పిల్లలమర్రి నారాయణ,రవీందర్ గౌడ్, వెంపటి భువన సుందర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ శ్రీనివాస్, మహేష్,భాస్కర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# డ్రైవర్లు బాధ్యతతో వాహనాలు నడపాలి

**ఎంవిఐ కంచి వేణు**



**హుజురాబాద్, తెలంగాణ కేసరి: జనవరి 06**
ప్రతి డ్రైవర్ వాహనాలను బాధ్యతతో నడిపితే ప్రమాదాలు సగానికి పైగా తగ్గుతాయని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంవిఐ వేణు మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ తన కుటుంబం గురించి, తన వాహనంలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కుటుంబాల గురించి, వారి భద్రత గురించి ఆలోచించినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలు తెలిసి ఉండాలని, వాటిని పాటించడం వల్ల మన కుటుంబాలు చక్కగా ఉండడంతో పాటు ఎదుటివారి కుటుంబాలు కూడా బాగుంటాయని అన్నారు. ప్రతి వ్యక్తి ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం చేయాలని, కార్లను నడిపే సమయంలో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు. వాటి వల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి ఎక్కువ నష్టం జరగకుండా కాపాడుకోగలుగుతామని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయం జరిగితే ఎవరూ ప్రాణాలను తిరిగి తీసుకొని రాలేరని, అందువల్లనే సక్రమంగా భద్రత నియమాలు పాటిస్తే బాగుంటుందని అన్నారు. ప్రతి డ్రైవర్ తన లైసెన్స్ తో పాటు వాహన ఇన్సూరెన్స్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరికి అవగాహన లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని అన్నారు. చదువుకునే పిల్లలు సైతం భద్రత నియమాలు తెలిసి ఉంటే మంచిదని అన్నారు. నియమాలు పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు శ్రీకాంత్, నాగరాజు, ఆటో డ్రైవర్లు, ఎస్కే ఫయాజ్, గోపాల్, సాంబయ్య, శరత్, రాజేందర్, పవన్, సందాన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చైర్మన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ కేసరి మంచిర్యాల జనవరి 6
హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ను సోమవారం మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.